ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, మే 20, 2026 | సంపుటి - 22 | సంచిక 231 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## పెరుగుతున్న లైంగిక దాడులు

- కేసులు నమోదవుతున్నా మగాళ్ల బరితెగింపు..
- సినిమా ఆశ చూపి యువతి ట్రాప్
- రెండ్రోజులు ఇద్దరు యువకుల అత్యాచారం
- బిటెక్ స్టూడెంట్‌పై స్నేహితుడు రేప్

2

నగరంలో దారుణాలు వెలుగు చూస్తున్నాయి. అమ్మాయిలను మోసం చేసి అత్యాచారాలు చేస్తున్నారు. కేసులు నమోదవుతున్నా భయం లేకుండా బరితెగిస్తున్నారు...



**హైదరాబాద్,మే19(నినాదం):** సికింద్రాబాద్‌లో ఓ యువతిపై ఇద్దరు యువకులు సినిమా ఆశ చూపి రెండ్రోజుల పాటు అత్యాచారం సాగించారు. ఇబ్రహింపట్నంలో ఓ బిటెక్ విద్యార్థినిపై తోటి విద్యార్థి అత్యాచారం చేశారు.



## ప్రాంతమేదైనా పర్పస్ ప్రజాసేవే..

నినాదం స్పెషల్ ఇంటర్వ్యూ

- నా చివరి శ్వాస వరకు అదే కొనసాగిస్తా
- అవసరమైతే రాజకీయాల్లోకి..

- ప్రస్తుత పోలీసుకు మల్టిపుల్ సామర్థ్యం అనివార్యం
- వెలికితీయగలిగితే హోమ్ గార్డులోనూ ప్రతిభ లభిస్తుంది
- కేరళ పోలీసింగ్ చాలా ప్రత్యేకమైనది
- కేరళ అదనపు డిజిపి గుగులోత్ లక్ష్మణ్

ప్రజాసేవంటే తనకు చాలా ఇష్టమని, తన పూర్వీకులతో పాటు ప్రస్తుత కుటుంబ సభ్యులు సైతం ప్రజాసేవలోనే ఉన్నారని కేరళ అదనపు డిజిపి గుగులోత్ లక్ష్మణ్ అన్నారు. పోలీస్ అధికారిగా తాను రిటైర్మెంట్ వరకే ప్రజాసేవ చేయగలనని కానీ తన చివరి శ్వాస వరకు ప్రజాసేవ చేయాలనుంది కాబట్టి అవసరమైతే రాజకీయాల్లోకి రావడానికి అయినా సిద్ధమేనని ఆయన మనసులో మాట వెల్లడించారు. ఉన్నత పోలీసు అధికారులు గా ఉన్న కొందరు సభ్యుల మనోగతంతో పాటు ఆయన మనోగతాన్నీ నినాదంతో పంచుకున్నారు ఆయన సేవల విషయమై ఇటీవల కలిసిన నినాదం సీఈఓకి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. నిజాయితీతోపాటు సేవా భావం కలవారు మాత్రమే పోలీసు ఉద్యోగస్తులుగా చేరాలని డిపార్ట్ మెంటులోకి రావాలనుకునేవారికి ఆయన ప్రత్యేక సూచన చేశారు.



కేరళ అదనపు డిజిపి గుగులోత్ లక్ష్మణ్‌తో ముచ్చటిస్తున్న నినాదం సీఈఓ మోహన్ పూసాల

పూర్తి ఇంటర్వ్యూ 12 లో..



### అమెరికాలో మసీదులో కాల్పులు

ముగ్గురు మృతి.. పోలీసుల దర్యాప్తు

2



### టర్కీలో రెస్టారెంట్‌లో గన్ ఫైర్

నలుగురు మృతి.. 8మందికి తీవ్ర గాయాలు

2



### చాపకింద నీరులా మతమార్పిళ్లు

- నాసిక్ ఘటన మరువక ముందే మరో ఘటన
- యుపిలో నెట్‌వర్క్‌ను ఛేదించిన పోలీసులు
- జిమ్ కి వెళ్లే మహిళలే వారి లక్ష్యం
- పదిమంది నిందితుల అరెస్ట్.. ముమ్మర దర్యాప్తు

### మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండ

- మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.262 కోట్లు విడుదల
- ఏపీ సిఎం చంద్రబాబు స్పష్టీకరణ

6

## యుద్ధప్రాతిపదికన పాలమూరు-రంగారెడ్డి భూసేకరణ



- వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశం
- ప్రజాప్రతినిధులతో ప్రాజెక్టులపై సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్,మే19(నినాదం):**

పాలమూరు` రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను దగ్గరుండి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయించాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులు, ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణ నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తామని సీఎం చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్‌సీఆర్‌హెచ‌ఆర్డీలో సమావేశమయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి సీఎం కీలక సూచనలు చేశారు.

▸▸తరువాయి 2లో..

### తెలంగాణ కేబినేట్ భేటీ 23కు వాయిదా ?

రాజధాని వెలుపల మరోమారు తెలంగాణ కేబినేట్ సమావేశం జరగనుందని సమాచారం. గతంలో మేడారంలో కేబినేట్ నిర్వహించిన సిఎం రేవంత్ రెడ్డి తాజాగా ఇప్పుడు యాదగిరిగుట్టలో కేబినేట్ నిర్వహించేందుకు ఆదేశంచినట్లు తెలుస్తోంది.

2

- సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో నిర్ణయం
- 23న యాదగిరిగుట్టలో నిర్వహించే యోచన
- అధికారికంగా ప్రకటించడమే తరువాయి

## కెసిఆర్ తప్పులను సరిదిద్దుతాం

పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యం

అధికారులతో ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాజెక్టులపై సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**హైదరాబాద్,మే19(నినాదం):**

పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేవాదుల, ఎసఎల్‌బీసీ, సీతారామ ప్రాజెక్టులతో సమాన ప్రాధాన్యం ఇస్తామని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పాలమూరు ` రంగారెడ్డి పనులు 90శాతం పూర్తి అయ్యాయన్నది అసత్యమని అన్నారు. బీఆరఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. భూసేకరణ లేకుండానే టెండర్లు పిలిచారని విమర్శించారు. మంగళవారం సచివాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సవిక్షా సమావేశం నిర్వహించారు.

▸▸తరువాయి 2లో..

### వాట్సాప్ మీసేవలో మరిన్ని జీహెచ్‌ఎంసీ సేవలు

- అందుబాటులోకి కొత్తగా 9 పౌర సేవలు
- డిజిటల్ సేవలను మరింత విస్తరించిన ప్రభుత్వం

2






## తెలంగాణలో శాస్త్రీయంగా వ్యర్థాల నిర్వహణ

- సుస్థిర పట్టణాభివృద్ధి, సర్క్యులర్ ఎకానమీ దిశగా చర్యలు
- పక్కాగా ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమం
- బయో ఎరువులు, విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం
- స్వచ్ఛ భారత్ మిషన్ జాతీయ సమీక్ష సమావేశంలో భట్టి

2

## జలమండలిలో భారీ తిమింగలం

- జనరల్ మేనేజర్ కుమార్ ఇళ్లపై ఎసిబి దాడులు
- సోదాల్లో కుప్పలు తెప్పలుగా నగదు, నగలు

**హైదరాబాద్,మే19(నినాదం):**
హైదరాబాద్ జలమండలిలో భారీ తిమింగలం పట్టుబడింది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన జనరల్ మేనేజర్ కుమార్ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించగా భారీ ఎత్తున నగదు, నగలు, ఆస్తుల చిట్టాలు బయటపడ్డాయి.

2





## డిజిటలైజేషన్‌తో మారుతున్న జర్నలిజం

- ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి
- ఆధునిక సాంకేతికతపై జర్నలిస్టులకు శిక్షణ
- మీడియా అకాడమీ చర్చలో సీనియర్ జర్నలిస్టుల వెల్లడి

**హైదరాబాద్,మే19(నినాదం):** నేటి డిజిటల్ యుగంలో జర్నలిజం రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో మీడియా వృత్తిదారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. తెలంగాణ, మీడియా అకాడమీ, చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నాంపల్లిలోని మీడియా అకాడమీ భవనంలో మంగళవారంజర్నలిస్టుల చర్చా కార్యక్రమం నిర్వహించారు. 2లో..

## ఎబోలా అరికట్టే చర్యలు బలోపేతం

- ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే వారిపై ఆంక్షలు
- వీసాలను తాత్కాలికంగా నిలిపివేసిన అమెరికా

### అప్రమత్తమైన భారత్

- ప్రజలకు హెచ్చరిక చేసిన అధికారులు

6 వివరాలు



## వీధికుక్కలను తరలించాల్సిందే

- ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు
- ప్రతి జిల్లాలో పూర్తిస్థాయిలో బర్త్ కంట్రోల్
- స్కూళ్లు, కాలేజీలు, బస్టాండ్లలో కుక్కలను లేకుండా చేయాలి
- గతంలో ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాల్సిందేనన్న సుప్రీం



### ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు
- అధికారులతో సమీక్షించిన ప్రత్యేక ప్రధానకార్యదర్శి

**హైదరాబాద్, నినాదం:**
జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

2

### భూసార ఆరోగ్య పరిరక్షణలో శ్రద్ధ అవసరం

- పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం వాడకంపై జాగ్రత్తలు
- రైతునేస్తం 92వ ఎపిసోడ్ కార్యక్రమంలో రైతులకు దిశానిర్దేశం

**హైదరాబాద్,మే19(నినాదం):**
రాష్ట్రవ్యాప్తంగా రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు పంట దిగుబడుల్లో కీలకపాత్ర పోషించే భూసార ఆరోగ్య పరిరక్షణ, రసాయన ఎరువుల వినియోగం తగ్గింపు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం



# ఎపిలో వెయ్యి మినీ మార్టులు

## తక్కువ ధరలకే సరుకులు అందచేస్తాం

### పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

న్యూఢిల్లీ, నినాదం:
రాబోయే రోజుల్లో ఏపీలో వెయ్యి మినీ మార్టులు ఏర్పాటు చేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రెండో రోజు దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రానికి చెందిన పలు కీలక అంశాలపై వారితో చర్చించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మినీ మార్టుల ద్వారా మిల్లెట్స్ కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని మనోహర్ తెలిపారు. మినీ మార్టులలో మార్కెట్ ధరల కంటే తక్కువకు నాణ్యమైన సరకులు అందజేస్తామన్నారు. మరోవైపు.. అరకు కాఫీని దేశ వ్యాప్తంగా అన్ని మిలిటరీ క్యాంటీన్లలో ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారని మంత్రి వివరించారు.

# వాట్సాప్ మీసేవలో మరిన్ని జీహెచ్ఎంసీ సేవలు

**అందుబాటులోకి కొత్తగా 9 పౌర సేవలు**

**డిజిటల్ సేవలను మరింత విస్తరించిన ప్రభుత్వం**

**హైదరాబాద్,మే19(నినాదం):**

జీహెచఎంసీకి సంబంధించిన పౌర సేవలను కొత్తగా మీసేవ వాట్సాప్, చాట్‌బాట్ ద్వారా తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రజలకు మరింత సౌకర్యం, అందుబాటు, పారదర్శకత కల్పించే దిశగా ఈ సేవలను విస్తరించారు. ఈ మేరకు ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నాయకత్వంలో మీసేవ ద్వారా పౌర సేవలను మరింతగా తీర్చిదిద్దుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ డిజిటల్ సేవల ప్రధాన వేదికగా ఉన్న మీసేవను వాట్సాప్, చాట్‌బాట్ ద్వారా మరింత విస్తరించారు. ఈ అదనపు డిజిటల్ ఛానల్‌ను 2025 నవంబర్ 18న ప్రారంభించారు. కొత్తగా జీహెచఎంసీ ప్రాపర్టీ అసెస్‌మెంట్ రివిజన్, జనన ధ్రువీకరణ సవరణ, మరణ ధ్రువీకరణ సవరణ, బర్త్ హోమ్, డెత్ హోమ్, ప్రాపర్టీ డోర్ నంబర్ సవరణ, ప్రాపర్టీ పేరు సవరణ, ప్రాపర్టీ ట్యాక్స్ సేవలు, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ సేవలను వాట్సాప్ మీసేవలో చేర్చారు. రాష్ట్రవ్యాప్తంగా పౌరులు ఈ సేవలను వాట్సాప్ ద్వారానే పొందవచ్చని ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం తెలిపింది. సేవలు పొందేందుకు ముందుగా 8096958096 నంబర్‌ను మొబైల్‌లో పేరుతో సేవ్ చేసుకోవాలి. అనంతరం వాట్సాప్‌లో ఆ నంబర్‌కు సందేశం పంపాలి. అవసరమైన సేవ పేరు టైప్ చేసి, మెనూలో కనిపించే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఫారంలో అడిగిన వివరాలు, చెల్లింపు పూర్తిచేస్తే దరఖాస్తు వెంటనే వాట్సాప్ ద్వారా నమోదవుతుంది. వాట్సాప్ ఆధారిత మీసేవ వేదికకు ప్రారంభం నుంచి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని ప్రభుత్వం వెల్లడించింది. జనన ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, పోలీస్ చలాన్, విద్యుత్ బిల్లు, బీఐఈ ఫలితాల సేవలను ప్రజలు ఎక్కువగా వినియోగిస్తున్నట్లు తెలిపింది. రోజువారీ పరిపాలన సేవలకు వాట్సాప్‌పై ప్రజల ఆధారపడటం పెరుగుతోందని పేర్కొంది. డిజిటల్ సేవలను నిరంతరం విస్తరించడం, ప్రభుత్వ వ్యవస్థల విశ్వసనీయతను బలోపేతం చేయడం, పౌరులకు సులభమైన అనుభవం కల్పించడం తమ లక్ష్యమని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.




# కెసిఆర్ తప్పులను సరిదిద్దుతాం

ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. పాలమూరుకు కేసీఆర్ హయాంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని చెప్పుకొచ్చారు. జూరాల ప్రాజెక్టులో పూడిక తొలగించి నిల్వ సామర్థ్యం పెంచుతున్నట్లు తెలిపారు. జూరాల అభివృద్ధికి ప్రతిపాదనలు చేశామని వివరించారు. వర్షాకాలానికి ముందే చెరువుల్లో పూడికతీత పనులు చేపడతామని స్పష్టం చేశారు. పాలమûరు ` రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 1226 గ్రామాలకు తాగునీరు అందిస్తామని తెలిపారు. 15 రోజుల్లో మరోసారి ప్రగతి సవిûక్ష నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర నివేదికలు ఇవ్వాలని అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

# యుద్ధప్రాతిపదికన పాలమూరు-రంగారెడ్డి భూసేకరణ

జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై జిల్లా మంత్రులు సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ భేటీలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి, రాకేశ్ రెడ్డి, వంశీకృష్ణ, వీర్లపల్లి శంకరయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పాల్గొన్నారు.

**తెలంగాణ కేబినేట్ భేటీ 23కు వాయిదా ?**

రాజధాని వెలుపల మరోమారు తెలంగాణ కేబినేట్ సమావేశం జరగనుందని సమాచారం. గతంలో మేడారంలో కేబినేట్ నిర్వహించిన సిఎం రేవంత్ రెడ్డి తాజాగా ఇప్పుడు యాదగిరిగుట్టలో కేబినేట్ నిర్వహించేందుకు ఆదేశంచినట్లు తెలుస్తోంది. ఈ నెల 21 జరగాల్సిన కేబినేట్ సమావేశాన్ని 23న నిర్వహించాలని, అదికూడా యాదాద్రిలో నిర్వహించనున్నట్లు సమాచారం. 21 నుంచి సరస్వతీ అంత్య పుష్కరాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాజకీయాలు, పాలనా నిర్ణయాల్లో ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహణ అత్యంత ఆసక్తికరంగా మారింది. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం కాకుండా, కేబినెట్ సమావేశాన్ని వాయిదా వేసే యోచనలో రేవంత్‌రెడ్డి సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసరలో ప్రారంభం కానున్న 'సరస్వతి అంత్య పుష్కరాలు' కావడం గమనార్హం. అదే సమయంలో, ఈ కేబినెట్ భేటీని కేవలం వాయిదా వేయడమే కాకుండా, హైదరాబాద్ వెలుపల మరో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. 'బాసర సరస్వతి అంత్య పుష్కరాలు' ఈ నెల 21వ తేదీన ప్రారంభం కానున్నాయి. గోదావరి నది తీరాన వెలసిన బాసర క్షేత్రంలో జరిగే ఈ అంత్య పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ చరిత్రాత్మక వేడుకకు రాష్ట్ర మంత్రివర్గంలోని మెజార్టీ మంత్రులు హాజరు కానున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం, పుష్కరాల పనులను పర్యవేక్షించడం మంత్రులకు విధిగా మారింది. మంత్రులంతా పుష్కరాల పనుల్లో, అధికారిక పర్యటనల్లో నిమగ్నమవ్వడం, బాసరకు వెళ్లనుండటంతో.. అదే రోజు నిర్వహించాలనుకున్న కేబినెట్ సమావేశాన్ని వాయిదా వేయడమే ఉత్తమమని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ నెల 23వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరి గుట్ట లో కేబినెట్ సమావేశాన్ని నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారు. రాజధాని హైదరాబాద్‌లోని సచివాలయానికే పరిమితం కాకుండా, ప్రజలకు, పుణ్యక్షేత్రాలకు దగ్గరగా పాలనను తీసుకెళ్లాలనే ఆలోచనలో భాగంగానే ఈ వ్యూహాన్ని రచిస్తున్నారు. యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి కొలువై ఉన్న ఈ పవిత్ర క్షేత్రంలో కేబినెట్ భేటీ నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక, రాజకీయ సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లవచ్చని సీఎం భావిస్తున్నారు. గతంలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క ` సారలమ్మ జాతర సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో కలిసి మేడారంలో కేబినెట్ సమావేశాన్ని నిర్వహించారు. అక్కడికక్కడే జాతర ఏర్పాట్లు, భక్తుల సౌకర్యాలు, నిధుల విడుదలపై కీలక నిర్ణయాలు తీసుకుని రికార్డు సృష్టించారు. ఇప్పుడు అదే తరహా వ్యూహాన్ని యాదగిరిగుట్ట లోనూ అమలు చేయాలని చూస్తున్నారు. దీనివల్ల స్థానిక సమస్యలపై తక్షణమే స్పందించే అవకాశం లభిస్తుందని నమ్ముతున్నారు. బాసర అంత్య పుష్కరాల కారణంగా ఈ నెల 21న జరగాల్సిన కేబినెట్ వాయిదా పడటం, దానిని ఈ నెల 23న యాదగిరి గుట్టకు మార్చాలని యోచించడం అందులో భాగమే. అయితే ఈ మార్పుపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# అమెరికాలో మసీదులో కాల్పులు

**శాన్ డియాగో, నినాదం:**
అమెరికాలో మరోసారి కాల్పుల ఘటన కలకలం రేపింది. శాన్ డియాగోలోని ఒక ఇస్లామిక్ సెంటర్‌లో జరిగిన కాల్పుల్లో ముగ్గురు మరణించారు. మసీదు, ఇస్లామిక్ పాఠశాల ఉన్న సముదాయంలో ఈ దాడి చోటుచేసుకుంది. జాతి విద్వేషం, మతపరమైన ద్వేషమే ఈ ఘటన వెనుక కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. దక్షిణ కాలిఫోర్నియాలో సోమవారం జరిగిన ఈ ఘటనలో దాడికి పాల్పడిన ఇద్దరు యువకులు కూడా తుపాకీ గాయాలతో మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వారు తమను తామే కాల్చుకున్నట్లు భావిస్తున్నామని శాన్ డియాగో పోలీస్ చీఫ్ స్కాట్ వాల్ వెల్లడించారు. ఇది ఇస్లామిక్ సెంటర్‌లో జరిగిన దాడి కావడంతో, జాతి వివక్షాపూరిత నేరంగా దర్యాప్తు చేస్తున్నాం అని ఆయన మీడియాకు తెలిపారు. దుండగుల వయస్సు 17, 19 సంవత్సరాల మధ్య ఉండొచ్చని అధికారులు పేర్కొన్నారు. మృతులలో ఒకరు ఇస్లామిక్ సెంటర్‌లో భద్రతా సిబ్బందిగా పనిచేస్తున్నారని, ఆయన సమయానికి స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని పోలీసులు తెలిపారు. మరణించిన ముగ్గురూ పెద్దవారేనని, పాఠశాలలో ఉన్న పిల్లలకు ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడించారు. ఇస్లామిక్ సెంటర్ ఇమామ్ తాహా హసన్ మాట్లాడుతూ, తమ కేంద్రం ముస్లింలతో పాటు ముస్లిమేతరులు కూడా ప్రార్థనలు, విద్య కోసం వచ్చే ప్రదేశమని చెప్పారు. ప్రార్థనా స్థలాలపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టాడ్ గ్లోరియా మాట్లాడుతూ, శాన్ డియాగోలో జాతి విద్వేషానికి స్థానం లేదని, ముస్లిం సమాజానికి పూర్తి రక్షణ కల్పిస్తామని హావి□ ఇచ్చారు. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, ఇది అత్యంత భయంకరమైన ఘటన అని పేర్కొన్నారు. య□ఎస్ కాంగ్రెస్ సభ్యురాలు సారా జాకబ్స్, కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ కూడా ఈ దాడిని తీవ్రంగా ఖండించాయి. స్థానిక పోలీసులతో పాటు ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బిఐ) కూడా దర్యాప్తులో పాల్గొంటుందని ఎఫ్‌బిఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో న్యూయార్క్ లోని ప్రధాన మసీదుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# టర్కీలో రెస్టారెంట్‌లో కాల్పులు

**న్యూఢిల్లీ, నినాదం:**
తుర్కియేలో దారుణం చోటుచేసుకుంది. 17 ఏళ్ల ఓ యువకుడు రెస్టారెంట్‌లో తుపాకితో కాల్పులకు తెగబడ్డాడు. ఈ కాల్పుల్లో నలుగురు చనిపోగా.. 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. దక్షిణ తుర్కియేలోని మెర్సిన్ సిటీలో సోమవారం ఈ ఘోరం చోటుచేసుకుంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. 17 ఏళ్ల ఓ యువకుడు సోమవారం రాత్రి టార్సస్‌లోని ఓ రెస్టారెంట్‌లోకి ప్రవేశించాడు. వెంట తెచ్చుకున్న షాట్ గన్‌తో రెస్టారెంట్‌లోని వారిపై కాల్పులకు తెగబడ్డాడు. అనంతరం అక్కడినుంచి పరారయ్యాడు. ఈ కాల్పుల్లో నలుగరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. చనిపోయిన వారిని రెస్టారెంట్ యజమాని, రెస్టారెంట్ సిబ్బంది, పశువుల కాపరి, ట్రక్ డ్రైవర్‌గా గుర్తించారు. వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోలీసు బృందాలు పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నాయి.

# జలమండలిలో భారీ తిమింగలం

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఈ తనిఖీలు చేపట్టారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే ఏసీబీ అధికారులు బృందాలుగా ఏర్పడి.. హైదరాబాద్‌తో పాటు మొత్తం 8 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. మల్లాపూర్‌లోని కుమార్ ఇంట్లో ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో తనిఖీలు ప్రారంభించారు. జీఎం కుమార్ బంధువుల ఇళ్లలోనూ సోదాలు కొనసాగాయి. ఈ తనిఖీల్లో భారీగా నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కుప్పలుగా ఉన్న నోట్ల కట్టలు చూసి అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఇంట్లో ఎక్కడ చూసినా నోట్ల కట్టలే దర్శనమివ్వడంతో.. ఆ నగదు లెక్కింపునకు కౌంటింగ్ మెషీన్లను అధికారులు వినియోగించారు. దాదాపు రూ.1.20 కోట్ల నగదు,1.5 కిలోల బంగారు ఆభరణాలు, 2.5 కిలోల వెండిని స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్‌లో 3 ఎకరాల వ్యవసాయ భూమి, హైదరాబాద్‌లోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో మ□డు ప్లాట్‌లు, 6 ఓపెన్ ప్లాట్‌లను అధికారులు గుర్తించారు. బ్యాంకు లాకర్లను ఓపెన్ చేసి మరిన్ని ఆస్తులను గుర్తించేందుకు ఏసీబీ అధికారులు సిద్ధమయ్యారు. మల్లాపూర్‌లోని కుమార్ నివాసంలో 2 కార్లను సీజ్ చేశారు. మార్కెట్ విలువ ప్రకారం ప్రాథమికంగా 100 కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గత నెలలో తన కుమార్తె వివాహాన్ని కుమార్ అంగరంగ వైభవంగా ఎంతో డబ్బులు వెచ్చించి మరీ జరిపించాడు. వివాహం కోసం కొన్ని కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఆ డబ్బులు ఎలా సంపాదించారనే దానిపై కుమార్ వద్ద నుంచి ఏసీబీ అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.

# తెలంగాణలో శాస్త్రీయంగా వ్యర్థాల నిర్వహణ

**న్యూఢిల్లీ,మే19(నినాదం):**
తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ విజన్`2047 లక్ష్యాలకు అనుగుణంగా భవిష్యత్ అవసరాలకు సరిపోయే విధంగా, సుస్థిరంగా, సమగ్రంగా, పర్యావరణహితంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధి విధానాన్ని అనుసరిస్తోందని, ఇందులో కోర్ అర్బన్ రీజియన్, పెరి అర్బన్ రీజియన్, రూరల్ అగ్రికల్చరల్ రీజియన్‌ల సమతుల్య అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. ఘన వ్యర్థాల నిర్వహణ అనేది ఇకపై కేవలం చెత్త సేకరణకు పరిమితం కాదని, అది వాతావరణ మార్పులకు ప్రతిస్పందన, పర్యావరణ సుస్థిరత, సర్క్యులర్ ఎకానమీ, ఉపాధి కల్పన, ఆర్థిక ఉత్పాదకతలతో నేరుగా అనుసంధానమై ఉందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా పట్టణ పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అధ్యక్షతన ప్రారంభమైన రెండు రోజుల 'స్వచ్ఛ భారత్ మిషన్`అర్బన్ 2.0' జాతీయ సమీక్ష సమావేశానికి తెలంగాణ రాష్ట్రం తరపున ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు హాజరయ్యారు. మొదటి రోజు సమావేశంలో దేశంలోని పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్థాల శా□స్త్రీయ ప్రాసెసింగ్, పాత చెత్త కుప్పల తొలగింపు, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి, పీపీపీ విధానాలు, కొత్త ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలు వంటి అంశాలపై సమగ్రంగా సవి క్షించారు. రాష్టా□లు, నగరాలు అమలు చేస్తున్న అనుభవాలు, ఉత్తమ విధానాలను పరస్పరం పంచుకోవడంపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న శా□స్త్రీయ వ్యర్థాల నిర్వహణ విధానాలు, సుస్థిర పట్టణాభివృద్ధి చర్యలు, స్వచ్ఛత కార్యక్రమాలు, సర్క్యులర్ ఎకానవి దిశగా చేపడుతున్న కార్యక్రమాలను ఉప ముఖ్యమంత్రి సమావేశంలో వివరించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిన ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు`2026 దేశంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలో కీలక మార్పుకు దారితీస్తున్నాయని తెలిపారు. . తెలంగాణ రాష్ట్రం ఈ దిశగా నిబంధనలు అమలులోకి రాకముందే పలు చర్యలు ప్రారంభించిందని వివరించారు. రాష్ట్రంలోని కోర్ అర్బన్ ప్రాంతాల్లో దాదాపు 9,596 ఎలక్ట్రిక్ స్వచ్ఛ ఆటో టిప్పర్లను ప్రవేశపెట్టే పక్రియను తెలంగాణ ప్రభుత్వం చేపడుతోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ వాహనాల ద్వారా మున్సిపల్ కార్యకలాపాల్లో కార్బన్ ఉద్గారాలు తగ్గడంతో పాటు, శుభ్రమైన రవాణా విధానానికి మార్గం సుగమం అవుతుందని అన్నారు. వీటిని 4`వే సోర్స్ సెగ్రిగేషన్‌కు అనుగుణంగా విభజిత చెత్త నిల్వ స్థలాలతో రూపొందిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని జవహర్‌నగర్ డంప్ యార్డ్ విషయంలో ఐఐటీ బాంబే సాంకేతిక సహకారం, సలహా సేవలను పొందుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. దీని లక్ష్యం మొక్కుబడి చర్యలకే పరిమితం కాకుండా, దీర్ఘకాలిక పర్యావరణ నిర్వహణ వ్యూహాన్ని రూపొందించడం, నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడమని పేర్కొన్నారు. సమావేశంలో పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి తోఖన్ సాహు, కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీనివాస్ కటికితల,స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ రూపా మిశ్రా లతో సహా సంబంధిత కేంద్ర ప్రభుత్వ అధికారులు, తెలంగాణ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి మానిక్ రాజ్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు వివిధ రాష్ట్రాల పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చాపకింద నీరులా మతమార్పిళ్లు

**లక్నో, మే19(నినాదం):**
నాసిక్‌లోని ఓ బహుళజాతి కంపెనీలో బలవంతపు మత మార్పిళ్లు, లైంగిక వేధింపులు చోటుచేసుకోవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అటువంటి మరో ఘటన ఉత్తర్‌ప్రదేశ్ లోని మీర్జాపుర్‌లో వెలుగులోకి వచ్చింది. జిమ్‌లలో చేరే మహిళలను లక్ష్యంగా చేసుకొని మత మార్పిళ్లు చేస్తున్న నెట్‌వర్క్‌ను పోలీసులు గుర్తించారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం.. మీర్జాపుర్‌లోని ఓ జిమ్ యజమాని మతం మారాలని బలవంతం చేస్తున్నట్లు ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసుపై విచారణ చేస్తుండగా.. దీని వెనుక పెద్ద నెట్ వర్క్ ఉన్నట్లు గుర్తించారు. నిందితులు రాష్ట్రంలోని వివిధ జిమ్‌లు, సోషల్ మీడియాల్లో ముందుగా మహిళలతో పరిచయాలు పెంచుకొని.. అనంతరం మత మార్పిడి చేసుకోవాలని వారిపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. దాదాపు 50 మందికి పైగా మహిళలను లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్ చేపట్టినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసులో సన్నో అనే మహిళ ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ముందుగా జిమ్‌లలో చేరి అక్కడి యువతులతో పరిచయం పెంచుకుంటుందని.. అనంతరం తన స్నేహితులుగా పేర్కొంటూ పలువురు ముస్లిం యువకులను వారికి పరిచయం చేస్తుందని పేర్కొన్నారు. మరికొందరు మహిళలను నిందితులు ఇన్‌స్టాగ్రామ్‌లో ఫ్రెండ్ రిక్వెస్ట్‌ల ద్వారా పరిచయం పెంచుకొని.. వారిలో మతమార్పిడి ఆలోచనలు కలిగేలా బ్రెయిన్ వాష్ చేసేవారని పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్‌లలో వందలాది మంది మహిళల ఫొటోలు, వీడియోలు, చాట్‌లు ఉన్నాయని.. వాటిపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ కేసు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ దృష్టికి వెళ్లడంతో ఆయన తీవ్రంగా స్పందించారు. నిందితులపై గ్యాంగ్‌స్టర్ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కేసులో ఇప్పటివరకు 10మంది అనుమానితులను అరెస్ట్ చేశామని.. దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు పేర్కొన్నారు.

# డిజిటలైజేషన్‌తో మారుతున్న జర్నలిజం

పలువురు సీనియర్ జర్నలిస్టులు, అకాడమీకి అనుబంధ సభ్యులు పాల్గొని మీడియా రంగ భవిష్యత్ దిశ, డిజిటలైజేషన్, మీడియా చట్టాలు, శిక్షణ కార్యక్రమాలు, జర్నలిస్టుల సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సమాచార,పౌర సంబంధాల శాఖ ప్రత్యేక ప్రధాన కమిషనర్ జి. ముకుంద్ రెడ్డి, కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులను అభినందించారు. జర్నలిజం డిగ్రీ చదివే రోజుల్లో పత్రికల ఎడిటోరియల్స్ చదవడం ద్వారా సివిల్ సర్వీసులపై ఆసక్తి పెరిగిందని, అదే తన విజయానికి పునాది అయిందని తెలిపారు. నేడు మీ అందరి ముందుకు రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. సమావేశంలో ఐ. వెంకట్ రావు మాట్లాడుతూ మీడియా అకాడమీ చేపడుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ మరిన్ని పుస్తకాలను అకాడమీకి అందజేస్తానని తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ జర్నలిజం తనకు ధైర్యం, గుర్తింపు ఇచ్చిందని పేర్కొంటూ అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు.

# భూసార ఆరోగ్య పరిరక్షణలో శ్రద్ధ అవసరం

రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు, 90 శాతం సబ్సిడీపై జిప్సం ఎరువులను అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో నిర్వహించిన రైతు నేస్తం 92వ ఎపిసోడ్ కార్యక్రమంలో రాష్ట్రంలోని సుమారు 1,600 వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యంతో రైతులు, వ్యవసాయ అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్రమోహన్, వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి, ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ భాష, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల వి□దుగా రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం ఎరువులు పంపిణీ చేసారు. అనంతరం పచ్చిరొట్ట పంటల సాగు, జిప్సం వాడకం ద్వారా భూసార ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి రైతులకు సాంకేతిక వివరాలు తెలియజేశారు. □Sర్యక్రమంలో భాగంగా వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయినప్పటికీ వ్యవసాయంపై ఆసక్తితో ఆయిల్‌పామ్ సాగు చేస్తూ మంచి లాభాలు పొందుతున్న ఖమ్మం జిల్లా రఘునాథపల్లి రైతు మహేష్ తన అనుభవాలను వివరించారు. జిప్సం వాడకం ద్వారా క్షార ప్రభావిత భూముల్లో సాధించిన ఫలితాలను, ఉద్యాన పంటల్లో వచ్చిన లాభాలను సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి వివరించారు. అలాగే పచ్చిరొట్ట పంటలైన జీలుగ, జనుము సాగు ద్వారా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించిన అనుభవాలను సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన మహేందర్, నిజామాబాద్ జిల్లా ఆలూరు గ్రామానికి చెందిన సూర్యరెడ్డి రైతులతో పంచుకున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భూసార ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పంట దిగుబడుల్లో నేల ఆరోగ్యం కీలకపాత్ర పోషిస్తుందని, రైతులు భూసార పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భూమిలో సేంద్రియ కర్బనాన్ని పెంపొందించడంతో పాటు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంలో పచ్చిరొట్ట పంటలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలో జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు చెప్పారు. సాయిల్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ పథకం ద్వారా 90 శాతం సబ్సిడీపై జిప్సం ఎరువులు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో 11,456 మెట్రిక్ టన్నుల జిప్సం పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసినట్లు, ఇప్పటికే 10 జిల్లాల్లో 3,523 మెట్రిక్ టన్నుల జిప్సం అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. బ్సిడీపై అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం ఎరువులపై క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమం చివరలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన రైతులు అడిగిన సాగు సంబంధిత సందేహాలకు వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సమాధానాలు ఇచ్చారు.

# నగరంలో పెరుగుతున్న రేప్ కేసులు

వివరాల్లోకి వెళితే...సినిమా షూటింగ్ ఆశచూపి ఓ యువతిపై ఇద్దరు యువకులు లైంగిక దాడికి పాల్పడటం తీవ్ర కలకలం రేపుతోంది. జూబ్లీహిల్స్ మెట్రో స్టేషన్ సమీపంలో ఇద్దరు యువతులు నివసిస్తున్నారు. సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారిలో ఓ యువతికి సినిమా షూటింగ్ ఉందంటూ యువకుడు మాయమాటలు చెప్పి నమ్మించాడు. సినిమా షూటింగ్ అనడంతో నమ్మిన యువతి.. యువకుడితో కలిసి సికింద్రాబాద్‌కు వెళ్లింది. సికింద్రాబాద్‌లోని గదికి తీసుకెళ్లిన యువకుడు.. తన స్నేహితుడితో కలిసి యువతిపై రెండు రోజుల పాటు లైంగిక దాడికి పాల్పడ్డాడు. నిందితులు ఈనెల 16న ర్యాపిడో బుక్ చేయించి తిరిగి యువతిని ఇంటికి పంపించేశారు. బాధితురాలి శరీరంపై గాయాలు ఉండటంతో స్నేహితురాలు ఆమెను గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించింది. అక్కడ వైద్యులు ఏం జరిగిందని ప్రశ్నించగా.. లైంగిక దాడి జరిగిన విషయాన్ని బాధితురాలు చెప్పింది. ఈ ఘటనపై బాధితురాలు జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో ఇద్దరు గుర్తుతెలియని యువకులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇకపోతే ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. మద్యం తాగించి బీటెక్ చదువుతున్న యువతిపై తోటి విద్యార్థి అత్యాచారం చేశాడు. దీంతో బాధితురాలు ఇబ్రహీంపట్నం పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ఉడుతల విజయ్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని రిమాండ్‌కు తరలించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్‌కు చెందిన ఉడుతల ఉదయ్.. ఇబ్రహీంపట్నం సవి లోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మ డో సంవత్సరం చదువుతున్నాడు. మే 14వ తేదీన తనతోపాటు చదువుతున్న యువతిని టీ తాగుదామని ఆహ్వానించాడు. ఇద్దరు కారులో దిల్‌సుఖ్‌నగర్‌కు వెళ్లారు. టీ తాగిన అనంతరం తిరుగు ప్రయాణంలో ఉడుతల విజయ్ మద్యం కొనుగోలు చేశాడు. ఆ తర్వాత బీడీఎస్ రోడ్డులోని నిర్మానుష్య ప్రదేశానికి కారులో ఆ యువతిని తీసుకెళ్లాడు. విద్యార్థినితో అతడు మద్యం తాగించాడు. మత్తులో ఉన్న ఆమెను తన గదికి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. దీంతో ఇబ్రహీంపట్నం పోలీసులకు యువతి ఫిర్యాదు చేసింది. దీంతో ఉడుతల ఉదయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. యువతిని వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

ముఖ్యమంత్రి ముందుగా గన్ పార్క్ ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం పరేడ్ గ్రౌండ్ వేడుకల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్, గన్ పార్క్ వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ వేడుకల ఏర్పాట్లపై ప్రతి శాఖ నుంచి ఒక నోడల్ అధికారి నియమించి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పరేడ్ గ్రౌండ్ కు వచ్చే వాహనాలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేసి ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు.వాటర్ ప్రూఫ్ షామియానాలు, బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆరఅండ్‌బీ శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ఆయన ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, జనరేటర్ , నగరంలోని ప్రముఖ ప్రదేశాలైన అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం, చార్మినార్, ప్రజాభవన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయాలని సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ నెల 25వ తేదీ నుంచి పరేడ్ గ్రౌండ్ వద్ద అన్ని విభాగాలు సంయుక్తంగా రిహార్సల్స్ చేపట్టాలని ఆదేశించారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు నవీన్ మిట్టల్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, కార్యదర్శి రఘునందన్ రావు, డిజిపి మహేశ్ భగవత్, ఎడిజి(ఇం



టలిజెన్స్) విజయ్ కుమార్, టిజి జెన్కో సిఎండి హరీష్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి, జలమండలి ఎండి అశోక్ రెడ్డి, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# గీతం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి 'ఫ్యూచర్ ఎక్స్5




పటాన్చెరు, మే19(నినాదం) : పరిశ్రమకు సంబంధించిన జ్ఞానాన్ని, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నైపుణ్యాలను విద్యార్థులకు అందించడానికి 'ఫ్యూచర్ ఎక్స్5' పేరిట ఒక చైతన్యవంతమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల శ్రేణికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శ్రీకారం చుట్టింది. గీతంలోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తి మార్గదర్శకత్వ డైరెక్టరేట్ (టీఎంసీజీ)లోని శిక్షణ, సామర్థ్య వికాస (టీసీడీ) విభాగం దీనిని ఏర్పాటు చేస్తున్నటు డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. కృత్రిమ మేధస్సు, సైబర్ సెక్యూరిటీ, ప్రాజెక్టు మేనేజ్ మెంట్, క్వాంటం కంప్యూటింగ్, కార్పొరేట్ రెడీనెస్, ఎథికల్ హ్యాకింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల నుంచి అనుభవజ్ఞులైన నిపుణులను తీసుకురావడం ద్వారా విద్య, పరిశ్రమ అంచనాల మధ్య అంతరాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమ లక్ష్యంగా డాక్టర్ రోజీనా వివరించారు. మే 23 నుంచి జూన్ 6 వరకు నిర్వహించనున్న ఈ సెషన్లు, ప్రతివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై ఆచరణాత్మక అవగాహన పొందడం, ప్రముఖ సంస్థల నిపుణులతో సంభాషించడం, ప్రస్తుత మార్కెట్ పోకడలను అర్థం చేసుకోవడం, వారి వృత్తిపరమైన, కెరీర్ సంసిద్ధతను మెరుగుపరచుకోవడం వంటివి చేస్తారని డాక్టర్ రోజీనా తెలిపారు. మే 23న వినియోగదారు సంబంధాల నిర్వహణ (సీఆర్ఎం), ప్రాజెక్టు నిర్వహణలను విల్ కామ్ డెలివరీ మేనేజర్ శశిధర్ కొండూరి పరిచయం చేస్తారన్నారు. మే 30న క్వాంటం కంప్యూటింగ్, భద్రతను ఈవై డైరెక్టర్ మూర్తి పరవశివం వివరిస్తారని తెలిపారు. మే 31న కార్పొరేట్ సంస్కృతిని అర్థం చేసుకోవడం, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, ఉత్పాదకత, స్వీయ బ్రాండింగ్ లపై ఎంఎక్స్4 భాగస్వామి, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గురుసిద్దయ్య శిక్షణ ఇస్తారన్నారు. జూన్ 6న నైతిక హ్యాకింగ్ ను లిబరల్ సెక్యూరిటీ వ్యవస్థాపకులు సుజయ్ గంకిడి పరిచయం చేస్తారని డైరెక్టర్ వివరించారు. పరిశ్రమ భవిష్యత్తు పోకడలను అన్వేషించడానికి, వృత్తిపరమైన సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి, అభివృద్ధి చెందుతున్న కెరీర్ రంగాలకు తమను తాము సిద్ధం చేసుకోవడానికి ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఆయా సెషన్లలో చురుకుగా పాల్గొనాలని డాక్టర్ రోజీనా మాథ్యూ సూచించారు.

## రైతులకు సకాలంలో చెల్లింపులు జరగాలి

**రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న**
**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



నాగర్ కర్నూల్ మే 19 (నినాదం) : కోడేరు మండల పరిధిలోని పసుపుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, ధాన్యంలో ఉన్న తేమశాతాన్ని ప్రత్యేకంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు జరుగుతున్నదా లేదా అనే అంశంపై అధికారులు, సిబ్బందిని అడిగి జిల్లా కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు పండించిన పంటకు న్యాయమైన ధరతో పాటు సకాలంలో చెల్లింపులు అందేలా కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ధాన్యంలో తేమశాతం ఎక్కువగా ఉంటే కొనుగోలు ఆలస్యం అవుతుందని రైతులకు స్పష్టంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని విక్రయించగలిగేలా కొనుగోలు కేంద్రాల్లో తగిన సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ధాన్యం నిల్వ, తూకం విధానం, రికార్డు నిర్వహణ, టోకెన్ విధానం వంటి అంశాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడి కొనుగోలు ప్రక్రియపై వారి అభిప్రాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎదురవుతున్న చిన్నపాటి సమస్యలను కూడా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది, అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రైతులకు సహకరించండి

**రైతులకు ఇబ్బందులు లేకుండా**
**ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి**
**డాటా ఎంట్రీ, ట్రక్ షీట్ జనరేషన్‌లో నిర్లక్ష్యం సహించం : కలెక్టర్ ప్రతీక్ జైన్**



సంగారెడ్డి బ్యూరో, మే19 (నినాదం) : రైతులు తీసుకువచ్చిన ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేసి, నిర్ణీత సమయంలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా అధికారులు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఏవోలు, ఏపీఎంలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు, సంబంధిత శాఖల అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి కొనుగోలు కేంద్రాల్లో డాటా ఎంట్రీ మరియు ట్రక్ షీట్ జనరేషన్ ప్రక్రియలో ఎలాంటి తేడాలు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. 24 గంటల్లోగా పురోగతి కనిపించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కొన్ని రైస్ మిల్లుల వద్ద లారీలు నిలిచిపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వెంటనే లారీలను ఫ్రీ చేసి ధాన్యాన్ని అన్లోడ్ చేయించాలని ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద లారీలు ఎక్కువసేపు ఆగకుండా తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కొంతమంది మిల్లర్లు సహకరించడం లేదని సమాచారం ఉందని, ప్రతి రైస్ మిల్లులో ఎంత ధాన్యం అన్లోడ్ చేశారన్న వివరాలను సేకరించి, నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న మిల్లర్లపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హమాలీల సమస్యలు ఉన్నచోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్లుల వద్ద పోలీసు అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పరస్పర సమన్వయంతో పనిచేసి ధాన్యం రవాణా, అన్లోడింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ప్రతిరోజూ మండలాల వారీగా, మిల్లర్ల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ షీట్ జనరేషన్ వివరాలను తయారు చేసి పర్యవేక్షించాలని సివిల్ సప్లై అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 5,32,655 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. 5,573 మంది రైతుల ఖాతాల్లో రూ.89.85 కోట్లు జమ చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి బాల సరోజ తెలిపారు. ఇప్పటివరకు 3,520 టార్పాలిన్ కవర్లు సరఫరా చేసినట్లు మార్కెటింగ్ డీఎం శ్రీకాంత్ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంగీత, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతితో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మిల్లర్లు సహకరించకుంటే చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరిక**



వనపర్తి ప్రతినిధి, మే19 (నినాదం) : జిల్లాలోని రైస్ మిల్లర్లు సన్న రకం వరి ధాన్యంతో పాటు దొడ్డు రకం వరి ధాన్యాన్ని కూడా దించుకొని ప్రభుత్వానికి సహకరించాలని లేదంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రబీ సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం దించుకునే అంశంపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైస్ మిల్లర్లకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి 55 మిల్లులు వరి ధాన్యం కేటాయింపులకు అర్హత సాధించాయని తెలిపారు. అయితే వాటిలో కేవలం 9 మిల్లులు మినహాయించి మిగతా మిల్లర్లు దొడ్డు రకం వరి ధాన్యాన్ని దింపుకోవడంలో నిరాకరిస్తున్నట్లు తెలుస్తోందని అన్నారు. రైస్ మిల్లర్లు ఈ సీజన్లో సన్న రకం వరి ధాన్యంతో పాటు, దొడ్డు రకం వరి ధాన్యాన్ని అని కూడా దింపుకోవడంలో ప్రభుత్వానికి సహకరించాలని ఆదేశించారు. దొడ్డు రకం వరి ధాన్యాన్ని దింపుకోవడంలో రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశానుసారం మిల్లర్లు సహకరించకుండా ఉంటే అటువంటి వారిని బ్లాక్లిస్టులో పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం తరఫున సహకరిస్తామని విజ్ఞప్తి చేశారు. అర్హత సాధించిన మిల్లర్లు ప్రతి ఒక్కరు రెండు రకాల వరి ధాన్యాన్ని దింపుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. అదేవిధంగా రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఖాళీగా ఉన్న గోదాములను ధాన్యాన్ని నిల్వ చేసేందుకు అందుబాటులోకి తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గోదాములను వెంటనే అందుబాటులోకి తీసుకొని ధాన్యం కోసం ఓపెన్ చేసి ఉంచాల ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఆంజనేయులు, గిడ్డంగుల కార్పొరేషన్ రీజనల్ మేనేజర్, రైస్ మిల్లర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వార్షిక క్రెడిట్ ప్రణాళిక రూ.3210.51 కోట్లు

**కలెక్టర్ రాహుల్ శర్మ**




భూపాలపల్లి ప్రతినిధి,మే 19(నినాదం): జిల్లాలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక క్రెడిట్ ప్రణాళిక 3210.51 కోట్లుగా నిర్దేశించినట్లు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో డిసిసి, డీఎల్ఆర్సీ 2026-27వార్షిక రుణ ప్రణాళిక కార్యక్రమాలపై బ్యాంక్ కంట్రోలర్లు, డిఆర్డీఓ, ఎస్సి, ఎస్టీ, బిసి, మెప్మా తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి బ్యాంకుల ద్వారా విస్తృత స్థాయిలో రుణాలు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఫార్మ్ క్రెడిట్ కింద పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్ కోసం రూ. 1273.51 కోట్లు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు టర్మ్ లోన్ల రూపంలో రూ. 762.61 కోట్లు కేటాయించగా, మొత్తం వ్యవసాయ రుణ సామర్థ్యం రూ. 2341.31 కోట్లుగా నిర్ణయించబడినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు రూ. 112.89 కోట్లు, విద్యకు రూ. 19.77 కోట్లు, గృహ నిర్మాణానికి రూ. 82.00 కోట్లు, పునరుత్పాదక శక్తి రంగానికి రూ. 1.44 కోట్లు, ఇతర రంగాలకు రూ. 19.80 కోట్లు, సామాజిక మౌలిక వసతులకు రూ. 22.28 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మొత్తం ప్రాధాన్య రంగాలకు రూ. 2599.49 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ. 611.02 కోట్లు కేటాయించబడగా, మొత్తం వార్షిక క్రెడిట్ ప్రణాళిక పరిమాణం రూ. 3210.51 కోట్లుగా నిర్ణయించబడినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లా అభివృద్ధికి బ్యాంకులు, అధికారులు సమన్వయంతో పని చేసి ఈ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా, రైతు భీమా, ఉపాధి హామీ పథకం తదితర నిధులు నిలుపుదల చేస్తున్నారని ప్రభుత్వం ఇచ్చే చేయొద్దని సూచించారు. స్వయం ఉపాధికి అందించే యూనిట్లలో పాడి పరిశ్రమకు సంబంధించి స్థానికంగా కినుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుండి తీస్తున్న యూనిట్లు ఇక్కడి వాతావరణాన్ని తట్టుకోలేక తక్కువ పాలు ఇస్తున్నాయని, కొన్ని చనిపోతున్నాయని మార్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పంట రుణాలు బాకి ఉన్న రైతుల జాబితా ఇస్తే అవగాహన కల్పించి రికవరీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని సూచించారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని బ్యాంకర్లు, విద్యా, వైద్య రంగాలకు సహకరించాలని తెలిపారు. అజాం నగర్, చల్లగరిగే, కొడవటంచ, గన్ పూర్ లలో బ్యాంక్ బ్రాంచ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం 2026-27 వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, ఆర్బిఐ ఎల్డిఓ యశ్వంత్ సాయి, నాబార్డ్ డీడీఎం టిసి రవి మున్సిపల్ చైర్ పర్సన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, డిఆర్డిఓ బాల కృష్ణ, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, డి టి డబ్ల్యూ ఓ నాగ సాగర్, మెప్మా పిడి రాజేశ్వరి, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో ముమ్మరంగా సాగిన మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటన

**ఒకేరోజు రూ.84 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**ప్రతి మున్సిపాలిటీకి రూ.15 కోట్ల భారీ నిధుల విడుదల**



పటాన్చెరు, మే19 (నినాదం) : పటాన్‌చెరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి గారు నేడు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక ప్రజలు వేలాదిగా తరలివచ్చి మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీలకు రూ.15 కోట్ల చొప్పున పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. మొత్తంగా నియోజకవర్గవ్యాప్తంగా సుమారు రూ.84 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే భానూర్‌లో రూ.8.30 కోట్ల వ్యయంతో విశాఖ పీడబ్ల్యూడీ రోడ్డు నుండి శంకరపల్లి--పటాన్‌చెరు రోడ్డు వరకు కంచర్లగూడెం మీదుగా నిర్మించనున్న బీటీ రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేశారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్ కేజీబీవీలో రూ.60.94 లక్షలు, జిన్నారం కేజీబీవీలో రూ.70.95 లక్షల వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల పనులకు శంకుస్థాపన చేసి, సోలక్‌పల్లిలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి గారు మాట్లాడుతూ.. 1985లో స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ గారు ఈ ప్రాంతానికి బీడీఎల్, ఓడీఎఫ్ వంటి ప్రతిష్టాత్మక రక్షణ రంగ పరిశ్రమలను తీసుకువచ్చారని గుర్తుచేశారు. ఆమె సేవలను స్మరించుకుంటూ ఈ ప్రాంతంలో ఇందిరమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సముచితమన్నారు. భానూర్ కార్మికుల హౌసింగ్ సొసైటీకి స్థల కేటాయింపు చేపడతామని, పటాన్‌చెరు నుండి శంకర్‌పల్లి వరకు 100 ఫీట్ల రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత పదేళ్లలో లేని విధంగా ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని, జూన్ 2వ తేదీ నుండి కొత్త పింఛన్ల పంపిణీ ప్రారంభిస్తామని తెలిపారు. పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పటాన్‌చెరు అభివృద్ధికి, ముఖ్యంగా విద్యా మరియు మౌలిక వసతుల రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఒకేరోజు రూ.84 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ ఐ ఐ సి చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి గారు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.





# తెలంగాణ సోయి లేని పాలకులతో తెలంగాణ అస్తిత్వానికి ప్రమాదం

**ఆత్మవిశ్వాసం కలిగిన కార్యకర్తలకు**
**శిక్షణతో పార్టీని పటిష్టం చేద్దాం**
**బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మెట్టు శ్రీనివాస్**
**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**





వనపర్తి ప్రతినిధి, మే19 (నినాదం) : తెలంగాణ సోయిలేని పాలకులతో తెలంగాణ అస్తిత్వానికి ప్రమాదమని, సభ్యత్వం సుసంపన్నం చేసుకొని ఆత్మవిశ్వాసం కలిగిన కార్యకర్తలకు శిక్షణతో పార్టీని పటిష్టం చేద్దామని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మెట్టు శ్రీనివాస్, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం జిల్లా మాజీ అధ్యక్షులు గట్టు యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి రక్షణ కవచంగా నిలిచే కార్యకర్తల సమూహంగా సభ్యత్వ నమోదు జరగాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ సహచరులు నిరంజన్ రెడ్డి నిరాడంబరుడు, అభివృద్ధి ప్రదాత అని, సభ్యత్వ నమోదు 2021లో చేశామని చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ ఐ ఆర్ ప్రారంభించిందని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రేవంత్ రెడ్డి హయాంలో రైతులు అధ్వాన పరిస్థితులు, హరిగోస ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రేవంత్ పోవాలి, కెసిఆర్ రావాలని చెప్పారు. రెండు సార్లు రైతు బంధు ఎగ్గొట్టారని, కెసిఆర్ హయాంలో 75 లక్షల మంది రైతులకు రైతు బంధు ఇచ్చామని చెప్పారు. యూరియా కోసం రైతులు క్యూ కడుతున్నారని, కెసిఆర్ సకాలంలో రైతు బంధు, ఉచిత కరెంట్, సకాలంలో యూరియా ఇచ్చి హరిత తెలంగాణగా మార్చారని గుర్తు చేశారు. తెలంగాణను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపింది కెసిఆర్ అని, 58 జి.ఓ తెచ్చి పేదలకు పట్టాలు ఇచ్చిన ఘనత కెసిఆర్ గారిదని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హామీలు మహిళకు రూ.2500, ఆసరా పింఛన్లు రూ.4000, దివ్యాంగులకు రూ.6000, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీలు, తులం బంగారం, కెసిఆర్ కిట్టు, రైతు బంధు, రైతు బీమా, రైతు రుణ మాఫీ వంటి వాగ్దానాలు గాలికి వదిలేశారని ఆయన విమర్శించారు.
దళిత బంధు, మత్సకారులకు చేపల పంపిణీ, గొర్రెల పంపిణీ ఆగిపోయిందని అన్నారు. ప్రతిష్టాత్మకంగా సభ్యత్వ నమోదు చేపట్టాలని, పార్టీ కోసం నిరంతరం పని చేసే నాణ్యవంతమైన నాయకులను, కార్యకర్తలను తయారు చేయాలని కోరారు.రాశి కంటే వాసి ముఖ్యమని అధినేత కెసిఆర్ అన్నారని చెప్పారు. సభ్యత్వ నమోదుతో సంస్థాగత నిర్మాణం పటిష్టం చేపట్టాలని, పార్టీ పట్ల విధేయత, నాయకుణ్ణి పట్ల విశ్వాసం ఉన్న కార్యకర్తలకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సభ్యత్వం మొత్తం డిజిటల్ లో సాగుతుందని, తెలంగాణ అస్తిత్వానికి రక్షణ కవచంగా నిలిచే విధంగా సభ్యత్వ నమోదు జరగాలని పేర్కొన్నారు. బూతు లెవల్ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, బూతు లెవల్ సభ్యులకు శిక్షణ ఇచ్చి సభ్యత్వ నమోదు జరపాలని, సభ్యత్వ నమోదు తర్వాత సంస్థాగత ఎన్నికలు జరిపి కష్టపడి పనిచేసే నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 25 నుంచి జూలై 25వరకు సర్ కార్యక్రమం ఉంటుందని,ఈ కార్యక్రమంలో బూతు కమిటీ సభ్యులు చాలా అప్రమత్తంగా ఉండి మన సానుభూతిపరుల ఓట్లు కాపాడుకోవాలని సూచించారు. ఓట్ల తొలగింపులు, చేర్పులు, మార్పులు, 18 ఏండ్లు నిండిన యువత ఓట్ల పట్ల జాగ్రత్త వహించాలని, ఓటర్ లిస్టులో మన ఓటు ఉందో లేదో చూసుకోవాలని కోరారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు పార్టీకి అంకితమై సభ్యత్వ నమోదు జరగాలని, గతంలో మన నియోజకవర్గంలో 70 వేల 500 సభ్యత్వం జరిగిందని చెప్పారు. సాకులు చెప్పి సభ్యత్వ నమోదులో అలసత్వం వహిస్తే సహించమని, పార్టీ పట్ల విధేయత, చిత్తశుద్ధి, అంకితభావం, నాయకుణ్ణి పట్ల విశ్వాసం ఉన్న కార్యకర్తలకు పార్టీ పదవులలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ప్రజా సమస్యల పట్ల స్పందించే నాయకులు, నిత్యం ప్రజలలో ఉండే నాయకులకే పార్టీ పదవులు వస్తాయని, దుష్ప్రచారం వల్ల గత ఎన్నికలో ఓడిపోయామని చెప్పారు. కార్యకర్తల శిక్షణనే పార్టీకి శ్రీరామరక్ష అని, తెలంగాణ సోయి లేనివాళ్ళు నీటి పాలకులుగా ఉండడం దురదృష్టకరమని విమర్శించారు. హామీలు విస్మరించిన నాయకులను గల్లా పట్టి నిలదీయాలని, రాష్ట్ర సర్కార్ పాలన సర్కస్ లాగా కొనసాగుతుందని మండిపడ్డారు. పార్టీకి నమ్మక ద్రోహం చేసిన వాళ్లకు సభ్యత్వం ఇవ్వడం జరగదని, బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఏకపక్ష నిర్ణయం రావడం, బ్రహ్మరథం పట్టడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, జగదీశ్వర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, ఎద్దుల కరుణశ్రీ, కృష్ణా నాయక్, జాత్రు నాయక్, రఘుపతి రెడ్డి, భీమన్న, గంధం. బాలపీరు, గంధం పరంజ్యోతి, వెంకట్ సాగర్, మండల, పట్టణ అధ్యక్షులు మాణిక్యం, రాళ్ళ కృష్ణయ్య, దిలీప్ రెడ్డి, వేణు యాదవ్, బి.బాలరాజు, వెంకట్ స్వామి, పెద్దింటి వెంకటేష్, పృథ్వీ రాజ్, కౌన్సిలర్లు మురళీ సాగర్, శ్రీకర్ గౌడ్, భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, ఏర్వ అరుణ శ్రీనివాసులు, స్వాతి హరిబాబు, శంకరమ్మ బాబు నాయక్, సూర్యవంశం గిరి, హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము తదితరులు ఉన్నారు.

## పెన్షన్ లబ్ధిదారుల ముఖచిత్ర ధ్రువీకరణను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్





కోరుట్ల, మే19 (నినాదం) : కోరుట్ల పట్టణ 13వ వార్డులో మంగళవారం పెన్షన్ లబ్ధిదారుల ముఖ చిత్ర ధ్రువీకరణ కార్యక్రమాన్ని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ప్రారంభించారు. ఈ సందర్భం గా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మే 16 నుంచి జూన్ 15 వరకు నెలరోజులు కొత్త ముఖచిత్ర ధృవీకరణ విధానశీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పాటు కోరుట్ల మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లేందుకు దూర ప్రయాణం రావాల్సి ఉండడంతో ప్రజల ఇబ్బంది లను దృష్టిలో ఉంచుకొని వార్డు ప్రజల సౌకర్యార్థం స్థానికంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం వారం రోజుల పాటు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు ధ్రువీకరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్డు ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ ఆర్ పి, పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎబోలా అరికట్టే చర్యలు బలోపేతం

**ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే వారిపై ఆంక్షలు**
**వీసాలను తాత్కాలికంగా నిలిపివేసిన అమెరికా**




**వాషింగ్టన్, నినాదం:**

ఎబోలా వ్యాప్తిని నివారించడానికి ముందుజాగ్రత్త చర్యలను బలోపేతం చేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. దీనిలో భాగంగా వ్యాధి వ్యాప్తి చెందిన ఆఫ్రికా ప్రాంతాల నుండి వచ్చే విమాన ప్రయాణికులను పరీక్షించడంతో పాటు, వీసాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డి ఆర్ సి) లో ప్రాణాంతకమైన ఎబోలా వ్యాప్తిని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఒ) అత్యవసర పరిస్థితిగా ప్రకటించిన నేపథ్యంలో, యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సిడిసి) ఈ నివారణ చర్యలను చేపట్టింది. విమానాశ్రయాలలో స్క్రీనింగ్‌తో పాటు, గత 21 రోజులలోపు ఉగాండా, డి ఆర్ సి, దక్షిణ సూడాన్‌లకు ప్రయాణించిన అమెరికా యేతర పాస్‌పోర్ట్ హోల్డర్లపై ప్రవేశ ఆంక్షలను అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఉగాండాలోని కంపాలాలో ఉన్న అమెరికా రాయబార కార్యాలయం అన్ని వీసా సేవలను తాత్కాలికంగా నిలిపివేసి, ప్రభావితమైన దరఖాస్తుదారులకు సమాచారం అందించింది. డి ఆర్ సి లో ఉన్న ఒక అమెరికన్ సిబ్బందికి ఎబోలా వైరస్ సోకినట్లు డబ్ల్యుహెచ్ ఒ ప్రతినిధి సతీష్ పిళ్ళై ధృవీకరించారు. ఆ వ్యక్తికి పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో, చికిత్స నిమిత్తం జర్మనీకి తరలించేందుకు యత్నిస్తున్నామని అన్నారు. అలాగే అతనితో పరిచయం ఉన్న మరో ఆరుగురిని క్వారంటైన్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రజలకు తక్షణ ప్రమాదం తక్కువగానే ఉందని అంచనా వేస్తున్నామని, అయితే మారుతున్న పరిస్థితులను నిరంతరం సవిక్షిస్తున్నట్లు సిడిసి తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ వ్యాధి వ్యాప్తిపై ఆందోళన వ్యక్తం చేస్తూనే, ప్రస్తుతానికి ఇది ఆఫ్రికాకే పరిమితమైందని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఈ ఎబోలా సంక్షోభంపై ట్రంప్ ప్రభుత్వం స్పందిస్తున్న తీరుపై అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ ఒ) నుండి అధికారికంగా వైదొలగడం, గతంలో ఎబోలా నివారణలో కీలక పాత్ర పోషించిన 'యుఎస్ ఎఐడి' (యుఎస్ ఎఐడి) నిధులలో కోత విధించడం ప్రస్తుత నియంత్రణ ప్రయత్నాలపై ప్రతికూల ప్రభావం చూపిందనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం తీసుకుంటున్న ప్రయాణ నిషేధాలు కేవలం నాటకమేనని, ట్రంప్ ప్రభుత్వం ఈ విషయంలో చాలా వెనుకబడి వ్యవహరిస్తోందని జార్జ్‌టౌన్ య నివర్శిటీ నిపుణులు మాథ్యూ కావనాగ్ విమర్శించారు. గతంలో ప్రభుత్వ ఏజెన్సీల సమన్వయం వల్ల వ్యాధిని వేగంగా అరికట్టగలిగారని, కానీ ఇప్పుడు వందలాది కేసులు నమోదై, తీవ్రంగా వ్యాపించిన తర్వాతే చర్యలు చేపట్టడం అమెరికా వ్యూహాత్మక వైఫల్యమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. తాము స్థానిక ఆరోగ్య సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని, తక్షణ ప్రతిస్పందన చర్యల కోసం 13 మిలియన్ డాలర్ల సహాయాన్ని సవి కరించినట్లు సిడిసి ప్రకటించింది.

## ఎబోలాపై అప్రమత్తమైన భారత్

ప్రజలకు హెచ్చరిక చేసిన అధికారులు

న్యూఢిల్లీ :

ఆఫ్రికాలోని కాంగో, ఉగాండా సహా పలు దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా విజృంభిస్తోంది. ఈ ప్రాణాంతక వ్యాధి కారణంగా ఇప్పటికే 100 మంది మృతి చెందారు. 390 అనుమానిత కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. కాంగోలోని ఆరుగురు అమెరికన్లకు ఈ వ్యాధి సోకినట్లు పేర్కొన్నారు. వీరిని క్వారంటైన్ కోసం సురక్షిత ప్రదేశానికి తరలించేందుకు అమెరికా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఎబోలా వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఎబోలా వ్యాప్తిని జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) నిశితంగా గమనిస్తోందని, దేశంలోకి ఈ వ్యాధి ప్రవేశించ కుండా నిఘా పెట్టిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో ఎబోలా వ్యాప్తి లేనప్పటికీ అంతర్జాతీయ ప్రయాణాలు, ప్రపంచ అనుసంధానం కారణంగా భారత్ అంటువ్యాధుల ముప్పు పట్ల అప్రమత్తంగా ఉండాలని దిల్లీలోని ఎయిమ్స్ కమ నిటీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సంజయ్ రాయ్ హెచ్చరించారు. ప్రస్తుతం దేశానికి ఎబోలా ముప్పు తక్కువగానే ఉందని, ఈ వ్యాధి వ్యాప్తిపై ఆందోళన చెందాల్సి అవసరం లేదని ఆయన సూచించారు.

# వీధికుక్కలను తరలించాల్సిందే



**ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు**
**ప్రతి జిల్లాలో పూర్తిస్థాయిలో బర్త్ కంట్రోల్**
**స్కూళ్లు, కాలేజీలు, బస్టాండ్లలో కుక్కలను లేకుండా చేయాలి**
**గతంలో ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాల్సిందేనన్న సుప్రీం**

న్యూఢిల్లీ :

వీధికుక్కల బెడదను రూపుమాపాల్సిందేనని సుప్రీం మరోమారు స్పష్టం చేసింది. ఈ విషయంలో రాజీలేదని తెలిపింది. ఇది ప్రజల ప్రాణాల భద్రతకు సంబంధించిన అంశగా పేర్కొంది. బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలను తొలగించాలంటూ గతంలో జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. గతంలో జారీ చేసిన ఆ ఉత్తర్వులను సవరించాలని చేసిన విజ్ఞప్తిని కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. స్కూల్, కాలేజీ, రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర బహిరంగ ప్రదేశాల్లో కుక్కలను తొలగించాలంటూ జంతు ప్రేమికులు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం విచారించింది. ఈ సందర్భంగా జంతు సంక్షేమ బోర్డు దాఖలు చేసిన అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ సందర్భంగా తన తీర్పులో.. పలు కీలక అంశాలను సుప్రీంకోర్టు ప్రస్తావించింది. వీధి కుక్కల సమస్యను జంతు సంక్షేమ అంశంగా కాకుండా ప్రజల ప్రాణాల భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించాలని పిటిషనర్లకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా రూపొందించిన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు సూచించింది. ప్రతి జిల్లాలో కనీసం ఒక పూర్తి స్థాయి యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. జనాభాను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే జిల్లాలో ఈ కేంద్రాల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించింది. యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిబంధనలు కచ్చితంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రజల భద్రత దృష్టిలో ఉంచుకుని స్కూళ్లు, కాలేజీలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లతోపాటు ఇతర ప్రదేశాల్లో కూడా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దేశవ్యాప్తంగా యాంటీ రేబిస్ మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. రహదారులపై సంచరించే పశువుల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జాతీయ రహదారులపై తిరిగే జంతువుల సమస్యల పర్యవేక్షణ కోసం ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎన్‌హెచ్ఏఐను కోరింది. రేబిస్ బారిన పడిన లేదా మానవుల ప్రాణాలకు ముప్పుగా పరిణమించే ప్రమాదకర కుక్కల విషయంలో చట్టబద్ధంగా అనుమతించిన చర్యలు తీసుకోవచ్చని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల అమలు కోసం విధులు నిర్వహించే ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వాలకు సూచించింది. విధులు నిర్వర్తించే క్రమంలో వారిపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## ఆదానీపై అమెరికాలో కేసులు కొట్టివేత

### ఆధారాలు లేవని తేల్చిన న్యాయశాఖ

న్యూయార్క్ : అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీలపై ఉన్న కేసులను అమెరికా న్యాయ శాఖ పూర్తిగా కొట్టివేసింది. యఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎసఈసీ) సహా పలు ఏజెన్సీలు ఈ కేసులను కొట్టివేశాయి. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని, లంచాలు ఇచ్చినట్లుగా కూడా రుజువులు లేవని తేల్చింది. భారతదేశంలో ఒక సోలార్ పవర్ అమ్మకాల కాంట్రాక్టును గెలుచుకోవడానికి రూ. 2,000 కోట్లకు పైగా లంచాలు ఇచ్చారని, అలాగే పలు దశల్లో అమెరికన్ పెట్టుబడిదారుల నుంచి డబ్బు వసూలు చేశారని అదానీపై అమెరికాలో కేసులు నమోదయ్యాయి. అమెరికాలో ఇటువంటి ఆరోపణలను పూర్తిగా కొట్టివేయడం ఒక అసాధారణ చర్య అని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎసఈసీ దాఖలు చేసిన కేసును పరిష్కరించుకోవడానికి అదానీ 6 మిలియన్ డాలర్లు చెల్లించడానికి అంగీకరించినట్లు కోర్టు పత్రాలు చూపిస్తున్నాయి. సాగర్ అదానీ కూడా 12 మిలియన్ డాలర్లు చెల్లించడానికి అంగీకరించారు. తఎల్‌పీజీ దిగుమతులకు సంబంధించి ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలను అదానీ గ్రూప్ ఉల్లంఘించిందని ఆరోపిస్తూ య□ఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ యొక్క ఆఫీస్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ (ఓఎఫఏసి) దాఖలు చేసిన కేసు కూడా పరిష్కరించబడింది. ఈ ఒప్పందం 275 మిలియన్ డాలర్లకు కుదిరింది. అదానీ గ్రీన్ ఎనర్జీ మరియు అమెరికాకు చెందిన అజూర్ కంపెనీ, తమ సౌర విద్యుత్‌ను కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎసఈసీఐ) తో ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు ఎసఈసీఐ నుంచే విద్యుత్‌ను కొనుగోలు చేసేలా ప్రభావితం చేయడానికి గౌతమ్ అదానీ నేరుగా జోక్యం చేసుకున్నారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో అదానీ జరిపిన సమావేశంపై కూడా ఆరోపణలు ఉన్నాయి. నరేంద్ర మోడీకి అత్యంత సన్నిహితుడైన అదానీకి, ఎసఈసీ పంపిన సమన్లను జారీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరించింది.

# దేశంలో రొయ్యల మార్కెటింగ్ పెంచాలి !

సంపాదకీయం

మనదేశంలో సరైన విధానాలు లేక పంటలు పండించిన రైతులు నానా యాతన పడుతున్నారు. సరైన మార్కెటింగ్ ఉండదు. సరైన రవాణా సౌకర్యం ఉండదు. సరైన వేదికలు ఉండవు. మదనపల్లి టమోటాలు పండించినా అవి ప్రజలకు చేరవు. నిజామాబాద్ పసుపు ప్రజలకు భారంగా మారింది. గుంటూరు, వరంగల్, ఖమ్మం మిర్చికి పేరొందినా ధర మా `తరం ప్రజలకు ఘాటెక్కిస్తుంది. వడ్లు, మక్కలు, శనగలు పండించినా వాటిని ప్రజలకు చేరువ చేసే యంత్రాంగం ఉండదు. దేశంలో ఏ మ ల ఏం పండినా అది మారుమ ల ప్రజలకు చేరవేసే సమర్థ వంతమైన మెకానిజం దేశంలో ఇంకా బలపడలేదు. అందుకే రైతులు తమ పండించిన పంటలను దేశంలో ఎక్కడైనా అమ్ముకునే వీలు కలగడం లేదు. వ్యాపారులు కూడా వాటిని కొనుగోలు చేసి, ప్రజలకు చేరవేయడం లేదు. మనదగ్గర మక్కలు పండితే ధరలు రావు. కానీ విదేశీ కంపెనీ కెల్లాగ్ వారు కార్న్ ఫ్లేక్స్ మాత్రం వందల్లో డబ్బులు పోసి పావుకిలో కొంటాం. అదే మన మక్కను వాల్యూ యాడెడ్ చేసి అమ్ముకో లేక పోతున్నాం. తాజాగా ఆక్వా రైతుల పరిస్థితి అదే విధంగా ఉంది. విజినరీ చంద్రబాబు కేంద్రానికి లేఖ రాసి ఆక్వా రైతులను ఆదుకోవాలన్నారే తప్ప, అందుకు మార్గాలను మాత్రం అన్వేషించడం లేదు. సైనికులకు సరిహద్దుల్లో సరైన ఆహారం దొరకడం లేదని ఆరోపణలు ఉన్నాయి. సైన్యం మెనూలో ఆక్వాను చేర్చాలని చంద్రబాబు కోరారు. ఇది మంచి ఆలోచనగానే గుర్తించాలి. అలాగే ప్రజలకు కూడా ఆక్వాను నేరుగా సరఫరా చేయగలగాలి. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధిలో గణనీయ స్థాయిలో భాగస్వామ్యమవుతున్న చేపల, రొయ్యల రైతులకు ఆపన్నహస్తం అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాసి సరిపెడితే ఎలా అన్నది ఆలోచించాలి. తన పరిధిలోని సమస్యల పరిష్కారానికి కూడా చిత్తశుద్ధి చూపించట్లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఈ నిర్వాకం ఆక్వా రైతులను అధోగతి పట్టిస్తోంది. ట్రంప్ సుంకాలు, ధరల పతనం, వ్యాధులు, మేత రేట్ల మోత, పెట్రో ఛార్జీల పెంపు.. ఆక్వా రైతును ఒకదాని వెంట మరొక సమస్య చుట్టుముట్టి గుక్కతిప్పుకోనీయడంలేదు. మరోవైపు రూ.వేల కోట్ల విదేశీ మారకద్రవ్యం, పన్ను ఆదాయాలను తమ బొక్కసంలో వేసుకుంటున్న కేంద్ర ప్రభుత్వానికి, ఇబ్బందులతో సతమతమవుతున్న ఆక్వా రైతులకు ఆదుకోడానికి అస్సలు చేతులు రావట్లేదు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే బాదిన సుంకాలతో మొట్టమొదట నష్టపోయింది రొయ్య రైతులు. మన రొయ్యలపై అమెరికా 60 శాతం వరకు దిగుమతి సుకం బాదింది. ఇక్కడ ధరలు 20`30 శాతం పడిపోయాయి. అమెరికా సుంకాల ప్రభావం మన రాష్ట్రం నుంచి ఏటా జరుగుతున్న రూ.25 వేల కోట్ల విలువైన ఆక్వా ఎగుమతులపై పడింది. సుంకాలు తగ్గించేలా మోడీ ప్రభుత్వం ట్రంప్‌తో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు ఆందోళనలు చేపట్టినా ఫలితం కానరాలేదు. ఆక్వా రైతులను ఆదుకోవడానికి ఎపిలో కూటమి ప్రభుత్వం కూడా పెద్దగా పట్టుపట్టడం లేదు. ఒకటికి రెండు సార్లు లేఖలు రాయడం తప్ప టిడిపి ప్రభుత్వం చేసిందేవి లేదు. అంతలోనే ఫీడ్ కంపెనీలు ఇష్టానుసారం ఏకపక్షంగా ధరలు పెంచేందుకు తెగబడగా రైతాంగం నుంచి తీవ్ర నిరసనలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగి తాత్కాలికంగా ఆపించింది. ఫిబ్రవరిలో ఒకసారి ఫీడ్ ధరలను కిలోపై రూ.4 పెంచాయి. కేంద్రం కొన్ని రకాల పన్నులు తగ్గించిన సందర్భంలో కంపెనీలు నామమాత్రంగా ధరలు తగ్గించి, కొన్ని రోజులకే పెంచాయి. తిరిగి కిలోపై రూ.10 వరకు పెంచుతున్నట్లు ప్రకటించి వెనక్కి తగ్గాయి. ఎపి ఆక్వా డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం ప్రకారం ఫీడ్ ధరలను కంపెనీలు తమకు తాము పెంచడానికి వీల్లేదు. ప్రభుత్వం సమక్షంలో రైతులు, కంపెనీల మధ్య సంప్రదింపులతో జరగాలి. వరి, ఆహార ధాన్యాల కంటే చేపలు, రొయ్యల సాగుతో అధిక ఆదాయం వస్తుందని ఊదరగొట్టాయి. దాంతో రొయ్యల సాగు 4.7 లక్షల ఎకరాలకు విస్తరించింది. అనధికారిక సాగు ఇంకా ఎక్కువే ఉంటుంది. ఆక్వా సాగు రోజు రోజుకూ కాస్ట్లీ అయింది. రైతులు ఆ వైపు మళ్లడంతో గాలివాటుగానూ తయారైంది. వ్యాధులు, ప్రకృతి విపత్తులు తరచు నష్టాలు కలిగిస్తున్నాయి. తరచు ధరల పతనం, అదనంగా ట్రంప్ సుంకాల ప్రభావం, తాజాగా యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్‌కు కొరత. అంతలోనే వాటి ధరల పెంపు రైతులను బెంబేలెత్తిస్తున్నాయి. కూటమి సర్కార్ తాము ఫీడ్ ధరలు తగ్గించామని, య నిట్ విద్యుత్‌ను రూ.1.50కే ఇస్తున్నామంటోంది. పెరిగిన ఫీడ్ ధరలతో పోల్చితే ప్రభుత్వం తగ్గించింది చాలా తక్కువ. విద్యుత్ సబ్సిడీకి సైతం పలు ఆంక్షలు అమలవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోని ఫీడ్ ఛార్జీలు సహా ఇతర సమస్యలను పరిష్కరించి ఆక్వారైతులను, ఆ రంగంపై ఆధారపడ్డ లక్షలాది మందిని ఆదుకోవాల్సి ఉంది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఇప్పుడు దేశీయంగా వీటిని ప్రజలకు చేరువ చేయాలి. 140 కోట్లకు పైగా ఉన్న మన దేశ ప్రజలకు సమతుల్య ఆహారం అవసరం. ఇందులో చేపలు, రొయ్యలు కూడా చేర్చాలి. అందుకు ప్రభుత్వాలు కార్యాచరణ చేయాలి. ప్రజల ఆహారం లో మన పంటలు చేరేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే, ఏ పంటయినా అమ్ముడు పోతుంది. మనదేశంలోని అన్ని పట్టణాలకు రొయ్యలు చేరేలా చేయాలి. అలా చేయకుండా ఎన్ని ప్రకటనలు గుప్పించినా లాభం లేదు. ఇప్పటికీ హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు సక్రమంగా రొయ్యలు చేరడం లేదు. రైతులు పండించే పంటలకు సరైన మార్కెటింగ్ వ్యవస్థ లేనంత కాలం ఇలాంటి సంక్షోభాలు ఎదుర్కోవాల్సిందే. అందుకు ప్రభుత్వాలదే బాధ్యత.

# ప్రకృతి సమతుల్యతను కాపాడే తేనెటీగలు



పూల తోటలో గుంపుగా వచ్చి,
పాటలు పాడే తేనెటీగలు|
మకరందం సేకరించి,
తీపి తేనె తయారు చేస్తాయి||

చిన్న రెక్కలతో ఎగిరి తిరిగి,
శ్రమకు మాదిరి చూపుతాయి|
ఒక్కటిగా కలిసి పనిచేసి,
సహకారం విలువ నేర్పుతాయి||

పూలతోటి స్నేహితులై,
ప్రకృతిని అందంగా నిలుపుతాయి|
మనకు మధురమైన తేనె ఇచ్చే
మంచి జీవులు తేనెటీగలు||

తేనెటీగలు అత్యంత క్రమశిక్షణతో కూడిన సమాజాన్ని కలిగి ఉంటాయి.పూల నుండి మకరందాన్ని సేకరించి, అత్యంత పోషకమైన తేనెను మనకు అందిస్తాయి.ఇవి పరాగసంపర్కానికి సహాయపడి, ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి.తేనె మానవునికి తేనెటీగ ఇచ్చిన బహుమానం . మకరందానికి ఒక ఎంజైమ్‌ను చేరుస్తాయి కాబట్టి, తేనెకు సూక్ష్మక్రిములను నశింపజేసే గుణం, యాంటిబయాటిక్ గుణం ఉందని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి.ప్రతి సంవత్సరం ప్రపంచ తేనెటీగల దినోత్సవాన్ని పాటించడం ద్వారా, ప్రజలను మరియు భూమిని ఆరోగ్యంగా ఉంచడంలో తేనెటీగలు మరియు ఇతర పరాగ సంవాహకాలు పోషించే కీలక పాత్రపైనా, అలాగే అవి నేడు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లపైనా మనం అవగాహన కల్పించవచ్చు. అపిమోండియా మద్దతుతో స్లోవేనియా ప్రభుత్వం చేసిన కృషి ఫలితంగా, ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం మే 20వ తేదీని ప్రపంచ తేనెటీగల దినోత్సవంగా ప్రకటించడంతో, మనం 2018 నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము.

ఆధునిక తేనెటీగల పెంపకంలో మార్గదర్శకుడైన ఆంటోన్ జాన్షా జన్మించిన రోజు నిర్వహిస్తారు.జాన్షా స్లోవేనియాలోని తేనెటీగల పెంపకందారుల కుటుంబం నుండి వచ్చారు, అక్కడ తేనెటీగల పెంపకం ఒక ముఖ్యమైన వ్యవసాయము మనం ప్రభుత్వాలు, సంస్థలు లేదా పౌర సమాజంలో పనిచేసేవారమైనా, లేదా బాధ్యతగల పౌరులమైనా, పరాగసంపర్కాలను మరియు వాటి ఆవాసాలను రక్షించి, మెరుగుపరిచే, వాటి సంఖ్యను మరియు వైవిధ్యాన్ని వృద్ధి చేసే, మరియు తేనెటీగల పెంపకం యొక్క సుస్థిర అభివృద్ధికి మద్దతు ఇచ్చే చర్యలను ప్రోత్సహించడానికి ఈ రోజు మనందరికీ ఒక అవకాశాన్ని కల్పిస్తుంది.

ప్రపంచ తేనెటీగల దినోత్సవం 2026 థీమ్ "ప్రజల కోసం మరియు గ్రహం కోసం కలిసి ఉందాం"వేల సంవత్సరాలుగా, తేనెటీగలు మరియు మానవుల మధ్య ఒక సన్నిహితమైన, నిరంతరం మారుతున్న సంబంధం కొనసాగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమాజాలు ఆహారం మరియు జీవనోపాధి కోసం తేనెటీగలపై ఆధారపడటం, అవి తరచుగా వారి సాంస్కృతిక గుర్తింపులో భాగం కావడం వంటి విధానాల వల్ల ఈ సంబంధం రూపుదిద్దుకుంది. తేనె వేట నుండి మొదలుకొని అనేక రకాల తేనెటీగల పెంపక పద్ధతుల వరకు, ఈ సంబంధం విభిన్న వాతావరణాలు, సాంకేతికతలు మరియు సామాజిక-సాంస్కృతిక అవసరాలకు అనుగుణంగా నిరంతరం మారుతూ వచ్చింది.

ప్రపంచ తేనెటీగల దినోత్సవం 2026, ప్రజలకు మరియు పర్యావరణానికి పోషణనిచ్చి, వాటిని నిలబెట్టడానికి మానవులు మరియు తేనెటీగలు కలిసి ఎలా పనిచేస్తున్నాయనే దానిపై దృష్టి సారిస్తుంది. ఇది వేలాది సంవత్సరాలుగా విభిన్న సంస్కృతులు మరియు ప్రకృతి దృశ్యాలలో తేనెటీగల పెంపకం యొక్క పరిణామాన్ని ప్రముఖంగా చూపుతుంది. అదే సమయంలో, తేనెటీగల ఉత్పత్తి మరియు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే, మరియు మహిళలు, యువతతో సహా తేనెటీగల పెంపకందారుల జీవనోపాధికి మద్దతు ఇచ్చే వినూత్న విధానాలను ప్రోత్సహిస్తుంది.

సుస్థిరమైన తేనెటీగల పెంపకానికి సాంప్రదాయ జ్ఞానం మరియు ఆధునిక సాంకేతికతలు రెండూ ఎలా దోహదపడగలవో, అలాగే వ్యవసాయ-ఆహార వ్యవస్థల పరివర్తనను ముందుకు తీసుకువెళ్తూనే, పరాగ సంవాహకాలకు మరియు ప్రజలకు సుస్థిరమైన భవిష్యత్తును అందించడంలో భాగస్వామ్యాలు మరియు సమ్మిళిత విధానాలు ఎలా సహాయపడగలవో చెబుతుంది.

ఈ అంశం, అంతర్జాతీయ పచ్చిక బయళ్ళు మరియు పశుపోషకుల సంవత్సరం 2026 మరియు అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరం 2026 లతో సన్నిహితంగా ముడిపడి ఉంది. ఇది గ్రామీణ మరియు పశుపోషణ జీవనోపాధులలో తేనెటీగల పెంపకం పాత్రపైనా, మహిళా సాధికారతకు దాని సహకారం పైనా ఆలోచించడానికి విలువైన అవకాశాలను అందిస్తుంది.

తేనెటీగలు సమూహాలుగా జీవించే సామాజిక కీటకాలు, వాటిలో ప్రతి ఒక్కటీ ఆ సమూహం యొక్క మనుగడకు దోహదపడుతుంది. ఒక కార్మికురాలైన తేనెటీగ రోజంతా మకరందం మరియు పుప్పొడిని సేకరిస్తుంది, వీటిని తరువాత తేనె, రాయల్ జెల్లీ మరియు ఇతర తేనెగూడు ఉత్పత్తులుగా తయారు చేస్తారు. వాటి సామర్థ్యానికి ప్రసిద్ధి చెందిన తేనెటీగలు, ఇతర అనేక పరాగసంపర్క కీటకాలతో పోలిస్తే మకరందాన్ని వేగంగా సేకరిస్తాయి.

తేనె ఉత్పత్తితో పాటు, వ్యవసాయానికి తేనెటీగలు అత్యంత అవసరం. ప్రపంచంలోని పంటలలో దాదాపు 75% పండ్లు మరియు విత్తనాల ఉత్పత్తి కోసం తేనెటీగల వంటి పరాగసంపర్క కారకాలపై ఆధారపడిఉంటాయి.పరపరాగసంపర్కం ద్వారా జరిగే పంటలు, ముఖ్యంగా గుమ్మడికాయ, దోసకాయ వంటి వేర్వేరు మగ మరియు ఆడ పువ్వులు కలిగినవి, పరాగసంపర్క కారకాలపై ఎక్కువగా ఆధారపడతాయి. ఇందులో తేనెటీగలు



ఫలదీకరణకు మధ్యవర్తులుగా పనిచేస్తాయి.

భారతదేశంలో తేనెటీగల వైవిధ్యం:

భారతదేశంలో, సాధారణంగా గుర్తించబడిన మూడు తేనెటీగల జాతులు:

అపిస్ డోర్సాటా (రాక్ బీ)
అపిస్ సెరానా ఇండికా (ఇండియన్ హనీ బీ)
అపిస్ ఫ్లోరియా (మరగుజ్జు లేదా తోట తేనెటీగ)

అయితే, పరాగసంపర్కం మరియు పర్యావరణ వ్యవస్థ సేవల్లో నిశ్శబ్దంగా కానీ ముఖ్యమైన పాత్ర పోషించే తేనెటీగల మరొక అంతగా తెలియని సమూహం ఉంది – అదే కుట్టని తేనెటీగ ( టెట్రాగోనులా ఇరిడిపెన్నిస్ ).

కుట్టని తేనెటీగలు: చిన్నవే అయినా ముఖ్యమైనవి: చిన్న ఈగలుగా తరచుగా పొరబడే కుట్టని తేనెటీగలు, గోడల సందులలో, బోలుగా ఉన్న చెట్ల కాండాలలో మరియు దుంగలలో చిన్న సమూహాలుగా నివసిస్తాయి. అవి చాలా చిన్నవి అయినప్పటికీ, వంకాయ, టమాటా, బూడిద గుమ్మడి, బీన్స్ వంటి పంటలకు మరియు వివిధ రకాల అడవి పొదలు, మూలికలు మరియు చెట్లకు శక్తివంతమైన పరాగ సంపర్కాలుగా పనిచేస్తాయి. అవి చిన్న జిగురు కుండలలో నిల్వ ఉండే తేనెను కూడా ఉత్పత్తి చేస్తాయి. ఈ తేనె దాని ఔషధ గుణాల కారణంగా ఆయుర్వేద వైద్యంలో ఎంతో విలువైనదిగా పరిగణించబడుతుంది.

తేనె టీగల పెంపకాన్ని అవువృద్ధి చేద్దాం ఎన్నో ఔషధ గుణాలు ఉన్న తేనెను నిత్యం సేవిద్దాం ఆరోగ్యంగా ఉందాం.

**కామిడి సతీష్ రెడ్డి**
**జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా 9848445134**
**మే 20 న ప్రపంచ తేనెటీగల దినం సందర్భంగా**

# మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండ

నెల్లూరు : మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం తుమ్మలపెంటలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.262 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. చరిత్రలో తొలిసారి రూ.262 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. రూ.3,256 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. 'బోటూ మనదే.. వేటా మనదే' అని సీఎం అన్నారు. తీరం మనదే.. బోటు మనదే.. వేటా మనదే.. రాజీలేదు. ఎవరైనా వస్తే రానిచ్చే పరిస్థితి లేదు. భయపడేది లేదు. ఎవరి కోసమో మన జీవనోపాధి కోల్పోవడమేంటి? మన తీరంపై మనకే హక్కులుంటాయన్నారు. పొరుగు రాష్ట్రాలు రావడానికి లేదు. బోటు చొరబడగానే కలెక్టర్‌కు మెసేజ్ వస్తుంది. మెసేజ్ రాగానే అప్రమత్తమవుతాం.. ఎవరినీ రానివ్వం అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మత్స్యకారులకు ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఆర్థిక భరోసా ఇస్తున్నాం. చరిత్రలో తొలిసారిగా రూ.260 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో వేశాం. గతేడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్ల సాయం అందించాం. ఇవాళ 1,30,796 కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సాయం అందించాం. 2014`19లో మత్స్యసంపద ఉత్పత్తి 19.18శాతం పెరిగింది. కానీ, వైకాపా హయాంలో నాలుగు రెట్లు పడిపోయింది. వ్యవసాయం, నిర్మాణ రంగం తర్వాత.. మత్స్య సంపదపైనే ఎక్కువ మంది ఆధారపడ్డారు. దేశంలో రొయ్యల ఉత్పత్తిలో 80శాతం ఏపీ నుంచే ప్రపంచానికి ఎగుమతి అవుతున్నాయి. సముద్రపు నీటితో సీవీడ్ కల్చర్ చేస్తే డబ్బులే.. డబ్బులు. మగవాళ్లు వేటకు వెళ్తే.. మహిళలు సీవీడ్ పండించాలి. మహిళలకు ఆదాయం పెంచే మార్గాలు సూచిస్తున్నా.. పాటించండి. మత్స్యకారుల జీవితాలు మెరుగుపడాలి. వారి జీవితాల్లో వెలుగు నింపే బాధ్యత ఈ ప్రభుత్వానిదని సీఎం అన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై దుష్ప□చారం చేస్తున్నారని మండిపడ్డారు. ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులకు ఇబ్బందులు ఉండవన్నారు. జువ్వలదిన్నె హార్బర్‌ను త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. 'జువ్వలదిన్నె హార్బర్ వి సొంతం.. నకిలీ ప్రచారాలు నమ్మొద్దన్నారు. చేపలు తింటే డయాబెటిస్ రాదన్నారు. 'వి చేపల ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్‌గా పనిచేస్తా' అని అన్నారు. 200 మెకనైజ్డ్ బోట్ల మంజూరుతో పాటు రాయితీ ఇస్తామన్నారు. ఆక్వాను ఎక్కువ చేయాలని సీఎం పేర్కొన్నారు. వైసీపీ హయాంలో మత్స్యకారుల సాయాన్ని రూపాయి కూడా పెంచలేదని సీఎం విమర్శించారు. 2019`24 మధ్య జగన్ విధ్వంసకర పాలన చేశారని మండిపడ్డారు. 18 నెలల్లో తిరుపతి నుంచి బుల్లెట్ వాహనాలు తయారీ మొదలవనుందని తెలిపారు. ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ మాట్లాడుతున్నట్లు వెల్లడించారు. టీడీపీ డీఎనఏలో బీసీలు ఉన్నారని.. మనది తిరుగులేని అనుబంధమని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. పరిశ్రమలు, అభివృద్ధిని గొడ్డలి పార్టీ ఓర్వలేకపోతోందన్నారు. సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్‌లో స్థానికులకే ఉద్యోగాలు అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు.

# మండే ఎండల్లోనూ ఫ్రెష్‌గా ఉండాలంటే...

## రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు.. చర్మాన్ని సంరక్షించుకోవడానికి పలు చిట్కాలు

**మండే ఎండలకు చెమటలు పట్టడం, ఉక్కపోత, చర్మం జిడ్డుగా మారడం వంటివి సహజం. అలాగని వీటిని నిర్లక్ష్యం చేస్తే వివిధ రకాల చర్మ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా జరగకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!**

**అవి రోజూ వద్దు :**
వేసవిలో ఉండే విపరీతమైన వేడి కారణంగా చెమట భరించలేక తరచూ ముఖం కడుక్కోవడం మామూలే. కానీ, ఎండకాలంలో వీలైనంత తక్కువగా ఫేస్‌వాష్ చేసుకోవాలంటున్నారు సౌందర్య నిపుణులు. ఎందుకంటే, ఎక్కువ సార్లు ముఖం కడుక్కున్నప్పుడు చర్మం పై పొరల్లో ఉండే సహజ సిద్ధమైన నూనెలు తొలగిపోతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో మనం వాడే క్లెన్సర్లలోని రసాయనాలు వల్ల చర్మం తేమను కోల్పోయి పొడిబారిపోతుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ఈ కాలంలో క్లెన్సర్ల వినియోగం తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. అందులోనూ సహజ సిద్ధమైన పదార్థాలతో తయారుచేసిన సబ్బులు, క్లెన్సర్లు వాడాలని సలహా ఇస్తున్నారు. అయితే, రోజులో రెండు లేదా మూడు సార్లు ముఖం శుభ్రం చేసుకోవాలనుకుంటే సాధారణ నీటితో క్లీన్ చేసుకోవడం మేలంటున్నారు.



**మాయిశ్చరైజర్ ఇలా :**
జిడ్డు చర్మతత్వం ఉన్న వారు మాయిశ్చరైజర్ రాసుకుంటే చర్మం మరింత జిడ్డుగా మారుతుందని దాన్ని వినియోగించడమే మానేస్తుంటారు. కానీ, ఇది కూడా చర్మం మరింత జిడ్డుగా మారేందుకు దోహదం చేస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, ఒక చర్మతత్వం ఉన్న వారు మరో చర్మతత్వానికి సంబంధించిన మాయిశ్చరైజర్ రాసుకున్నా కూడా ఈ సమస్య తలెత్తుతుందని చెబుతున్నారు. అందుకే, చర్మతత్వాన్ని బట్టి సరైన మాయిశ్చరైజర్‌ను ఎంచుకోవడమనేది చాలా ముఖ్యమంటున్నారు.

**ఆ ప్రాంతాల్లో :**
బాగా ఉక్కపోతగా ఉన్నప్పుడు.. మెడ, చంకలు, మోకాళ్లు, మోచేతులు వంటి శరీర భాగాల్లో చెమట ఎక్కువగా పడుతుంటుంది. అయితే, ఆయా ప్రదేశాల్లో ఎక్కువ సేపు చెమట అలా నిలిచి ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కాటన్ దుస్తులు ధరిస్తే అవి చెమటను సులభంగా పీల్చుకుంటాయని చెబుతున్నారు. అలాగే, ఇంటికి వచ్చాక వెంటనే యాంటీ ఫంగల్ సబ్బు ఉపయోగించి స్నానం చేయడం మంచిదని సూచిస్తున్నారు. ఫలితంగా, దుమ్ము, ధూళితో పాటు చెమట కారణంగా చర్మ సంబంధిత సమస్యలకు కారణమయ్యే బ్యాక్టీరియా సైతం సులభంగా తొలగిపోతుందని పేర్కొంటున్నారు. వదులుగా ఉండే పొడవాటి చేతుల దుస్తులు, ప్యాంట్లు ధరించడం వల్ల శరీరంపై గాలి ప్రసరణ నిరంతరం జరుగుతుందని, ఇది చెమట ద్వారా శరీరం చల్లబడే ప్రక్రియను మరింత మెరుగుపరుస్తుంది.

**తరచూ తలస్నానం వద్దు :**
చాలామంది చెమట వల్ల చిరాగ్గా అనిపించి రోజూ తలస్నానం చేస్తుంటారు. అయితే, దీనివల్ల కుదుళ్లు పొడిబారి జుట్టు బలహీనపడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, వారానికి రెండుసార్లు గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయడం మంచిదని సూచిస్తున్నారు. అలాగే, కుదుళ్లకు చల్లదనాన్ని అందించే కలబంద, పెరుగు వంటి సహజ సిద్ధమైన హెయిర్ మాస్కుల్ని అప్లై చేసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని సలహా ఇస్తున్నారు. జుట్టు పొడిగా, ఆకృతిగా, మందంగా ఉంటే, వారానికి కనీసం 2 నుంచి 3 సార్లు చేయవచ్చు.



# పిల్లలను ఇతరులతో పోలుస్తున్నారా?

## తల్లిదండ్రులకు నిపుణుల సూచనలివే!

**ఒక కుటుంబంలో ఒకరికి మించి ఎక్కువ పిల్లలు ఉన్నప్పుడు పోలికలు వస్తుంటాయి. తద్వారా అసూయ, ద్వేషాలూ ఎదురవుతాయి. వీటిని పేరెంట్స్ పెంచి పోషించకుండా క్రమశిక్షణతో, అనుబంధాలతో పెరిగేలా చేయాలంటున్నారు నిపుణులు. ఈ విషయంలో తల్లిదండ్రులు కీలకపాత్ర పోషిస్తాయని చెబుతున్నారు మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!**

పిల్లల మధ్య అసూయ, గొడవలకు ఒకరిని ఎక్కువ, మరొకరిని తక్కువ చేయడం లేదా అలాంటి భావన వారిలో కలగడమే ప్రధాన కారణమట. ఈ క్రమంలో పెద్దోడు అందంగా ఉంటాడని, చిన్నవాడు బాగా చదువుతున్నారనో, మరొకరు బాగా మాట్లాడుతుందనో పోల్చడం, గారాబం చేయడం, తప్పు చేసినా వెనకేసుకురావడం వంటివన్నీ చిన్ని మనసులపై గాయం చేస్తాయంటున్నారు నిపుణులు. ఇవి కాస్తా అసూయా, ద్వేషాలకు దారితీస్తాయని హెచ్చరిస్తున్నారు.
పంచుకునేలా : ఆహార పదార్థాలు, ఆటబొమ్మలు, వస్తువులను పంచుకోవడం అనేది చిన్నతనం నుంచే అలవాటు చేయాలంటున్నారు నిపుణులు. అలా కాకుండా, ఇది నాది, అది నాది అంటుంటే చూసి మురిసి పోకుండా మరొకరు లాక్కోకుండా నేర్పించాలట. అంటే, కాసేపు చెల్లి/ తమ్ముడు ఆడుకుంటాడు, తర్వాత నువ్వు తీసుకోమని నచ్చజెప్పాలి.
మర్యాద నేర్పండి : ఇంట్లో పిల్లలు పెద్దవారితోనే కాదు, తోబుట్టువులు లేదా తోటి పిల్లలతో కూడా మర్యాదగా ఉండాలి. ఎవరైనా సహాయం చేస్తే థ్యాంక్స్ చెప్పడం, తప్పు చేస్తే సారీ చెప్పడం నేర్పాలట. అక్కను లేదా అన్నయ్యను గౌరవించడంతో పాటు పెద్దవారు చిన్నపిల్లలను ప్రేమగా పిలవడం అలవాటు చేయాలి. మాటల్లో కరుకుతనం లేకుండా చూసుకోవాలి. అంతేకాదు, పిల్లలు ఎక్కువగా పేరెంట్స్ చూసే నేర్చుకుంటారు. మీరు ఇంట్లో పెద్దవాళ్లతో, మీ తోబుట్టువులతో ఎలా ప్రవర్తిస్తున్నారో వాళ్లూ అనుకరిస్తారని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, పేరెంట్స్‌గా మీరు ఆదర్శంగా ఉండాలంటున్నారు. ఈ క్రమంలో పిల్లల మధ్య ప్రేమ, సహకారం పెరిగితే ఆ ఇల్లు ఎప్పుడూ సంతోషంగా ఉంటుందట.
సామరస్యంగా ఉండాలి : పిల్లల మధ్య గొడవలు రావడం సర్వసాధారణం. కానీ, వాటిని ఎలా పరిష్కరిస్తారనేది ముఖ్యమంటున్నారు నిపుణులు. గొడవ జరిగినప్పుడు వెంటనే ఎవరినో ఒకరిని తిట్టకుండా, ఇద్దరి మాటలు వినాలని సూచిస్తున్నారు. ఆ తర్వాత ఒకరికొకరు సారీ చెప్పుకొనేలా చేయండి. మళ్లీ వాళ్లు కలిసి ఆడుకునేలా ప్రోత్సహించాలి. అలాగే, కొట్టుకోవద్దని కఠినంగా చెప్పాలి. పిల్లలు ఒకరికొకరు ప్రత్యర్థులు కాదని అర్థం అయ్యేలా చేయాలి. చిన్నారులందరికీ కలిసి ఒక చిన్న పని చెప్పండి. కలిసి పూర్తి చేసేలా ప్రోత్సహించాలి. ఫలితంగా, పిల్లల మధ్య సహకారం పెరుగుతుందట. అలాగే, ఎంత ఒక ఇంటి వారైన, రక్త సంబంధీకులైనా వారికంటూ కొంత వ్యక్తిగత స్వేచ్ఛ ఇవ్వాలట. ఒకరి రహస్యాలను మరొకరు గౌరవించేలా, ఒకరి డైరీని మరొకరు చూడకుండా, తమ ఇష్టాయిష్టాలను వ్యక్త పరిచేలా చూడాలి.

# జుట్టు ఎక్కువగా రాలిపోతోందా?



**పొడవైన, ఒత్తైన, ఆరోగ్యకరమైన జుట్టును కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అయితే, రోజూ చేసే కొన్ని పనుల వల్ల వారికి తెలియకుండానే కేశాలకు హాని కలుగుతుందంటున్నారు నిపుణులు. ఫలితంగా జుట్టురాలడం, చివర్లు చిట్లడం, నిర్జీవంగా మారడం, చుండ్రు, దురద వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు. ఈ క్రమంలో రోజూ చేసే పొరపాట్లేంటో తెలుసుకుని సరిదిద్దుకుంటే కురులను చక్కగా సంరక్షించుకోవచ్చని సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!**

తరచూ తలస్నానం చేయడం : హెడ్‌బాత్ చేయడం చాలా ముఖ్యం. కానీ, ఎక్కువగా తలస్నానం చేయడం వల్ల జుట్టు, స్కాల్ప్ తేమను కోల్పోతుందంటున్నారు నిపుణులు. దీనివల్ల జుట్టు పొడిబారడం, పెళుసుగా మారడం, చుండ్రు వంటి సమస్యలు తలెత్తుతాయని చెబుతున్నారు. తద్వారా కుదుళ్ల బలహీనపడటం, ఎదుగుదల ఆగిపోతుందని తెలియజేస్తున్నారు.
డ్రయర్ వద్దు : చాలామంది తలస్నానం చేశాక జుట్టును ఆరబెట్టుకోవడానికి డ్రయర్స్, బ్లోయర్స్, స్ట్రయిటనర్స్, కర్లర్స్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను వినియోగిస్తుంటారు. కానీ, వీటి నుంచి వచ్చే అధిక వేడి జుట్టును బలహీనపరిచి, చివర్లు చిట్లేలా చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా డ్రయర్స్ లాంటివి వినియోగించడం వల్ల జుట్టు ఎదుగుదలకు ఆటంకం కలుగుతుందని హెచ్చరిస్తున్నారు.హెయిర్ డ్రయర్ వాడడం వల్ల జుట్టు గరుకుగా మారడం, పొడిబారడం, చిట్లిపోవడం, రంగు కోల్పోతుందని National Library of Medicine వెల్లడించింది.
విచారిస్తారా? విజయం సాధిస్తారా? – ఈ టిప్స్ పాటిస్తే బెటర్ అంటున్న ఎక్స్‌పర్ట్స్!
స్కాల్ప్ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం : ఆరోగ్యకరమైన స్కాల్ప్ జుట్టు ఎదుగుదలకు పునాది. తలపై పేరుకుపోయే మురికి, నూనె, హెయిర్ ప్రొడక్ట్స్ కుదుళ్లను మూసివేస్తాయంటున్నారు నిపుణులు. ఫలితంగా, జుట్టు కుదుళ్లు బలహీనపడి ఎక్కువగా జుట్టు రాలిపోతుందని పేర్కొంటున్నారు.
హెయిర్ స్టైల్స్ : జుట్టును బిగుతుగా లాగి వివిధ హెయిర్ స్టైల్స్ వేసుకోవడం వల్ల కుదుళ్లపై ఒత్తిడి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలంలో జుట్టు రాలిపోవడానికి లేదా ట్రాక్షన్ అలోపేసియా అనే పరిస్థితికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. బిగుతైన పోనీటెయిల్స్, కార్న్‌రోస్, బన్స్,హెయిర్ ఎక్స్‌టెన్షన్స్ అనేవి అలోపేసియాకు కారణమవుతాయని American Academy of Dermatology Association పేర్కొంది.
ఆహారంలో ప్రొటీన్ లోపం: జుట్టు ప్రధానంగా ప్రొటీన్‌తో తయారవుతుంది. కాబట్టి, ప్రొటీన్ లేని ఆహారం జుట్టు ఎదుగుదలను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. జుట్టు ఒత్తుగా, బలంగా పెరగాలంటే.. భోజనంలో గుడ్లు, చేపలు, పప్పులు, గింజలు లాంటివి తీసుకోవాలని తెలియజేస్తున్నారు. జుట్టు పల్చబడటంతో బాధపడుతున్న మహిళల్లో మెరైన్ ప్రొటీన్ సప్లిమెంట్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుందని, జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.




# మరింత పతనమైన రూపాయి



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ట్రేడైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా బ్యాంక్, ఫైనాన్షియల్, మెటల్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. మరోవైపు, రూపాయి విలువ పతనం కొనసాగుతోంది. ఇంట్రాడేలో 96.61 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకిన రూపాయి విలువ.. మార్కెట్ ముగిసే సమయానికి 96.52కు చేరింది. సెన్సెక్స్ ఉదయం 75,441.27 (క్రితం ముగింపు 75,315.04) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 75,746.27 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోకి జారుకుంది. చివరికి 114.19 పాయింట్ల నష్టంతో 75,200.85 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 31.95 పాయింట్ల నష్టంతో 23,618 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, ఎటర్నల్, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 110 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4540 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# తక్కువ ప్రీమియంతో రూ.2 లక్షల బీమా..

అనుకోని పరిస్థితుల్లో కుటుంబ సభ్యులకు ఆర్థికంగా అండగా నిలవడం బీమా ముఖ్య ఉద్దేశం. అలా అందరికీ అందుబాటు ధరలో బీమా సౌకర్యం కల్పించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రెండు పథకాలను తీసుకొచ్చింది. అవే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన. ఇందులో మొదటిది జీవిత బీమా కాగా.. సురక్ష బీమా యోజన ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తుంది. ఇటీవలే ఈ రెండు పథకాలు 11 ఏళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్నాయి. ఇప్పటికే ఈ పథకాల్లో చేరిన వారికి త్వరలో రెన్యువల్ కానున్నట్లు మొబైల్‌కు సందేశాలు వస్తున్నాయి. ఆటో డెబిట్ సమయంలో తగిన మొత్తం ఖాతాల్లో ఉంచాలి. లేదంటే బీమా ప్రయోజనం కోల్పోతారు. ఒకవేళ కొత్తగా చేరాలనుకుంటే ఎలా? ఈ పథకాల ప్రయోజనాలు ఏంటో చూద్దాం!

ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన
18 నుంచి 50 ఏళ్ల మధ్య వయసున్న వ్యక్తులు ఈ స్కీమ్‌లో చేరేందుకు అర్హులు. బ్యాంకు/ పోస్టాఫీసులో పొదుపు ఖాతా ఉన్న వారెవరైనా చేరవచ్చు. ఒకటి కంటే ఎక్కువ పొదుపు ఖాతాలు ఉన్నా.. ఒక పొదుపు ఖాతా ఉన్న బ్యాంకు నుంచి మాత్రమే పథకానికి నమోదు చేసుకోవాలి. పాలసీదారుకు 55 సంవత్సరాల వరకు జీవిత బీమా పొందేందుకు వీలుంటుంది. పథకం కాలపరిమితి ఏడాది. జూన్ 1 నుంచి మే 31 వరకు అమల్లో ఉంటుంది. ఒకసారి ఇందులో చేరిన వారికి మే 25–31 మధ్య ప్రీమియం మొత్తం ఆటో డెబిట్ ద్వారా రెన్యువల్ అవుతుంది. కొత్తగా ఈ పథకంలో చేరే వారికి జూన్ 1 నుంచి మే 31 వరకు కవరేజీ లభిస్తుంది. పాలసీదారుడు మరణిస్తే రూ.2 లక్షల హామీ మొత్తాన్ని నామినీకి అందజేస్తారు.

# వాట్సాప్‌లో ఇక ఈపీఎఫ్ సేవలు..



**ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ తన సేవలను సులభతరం చేయడంలో భాగంగా వాట్సప్‌ను వినియోగించుకోనుంది. ప్రావిడెంట్ ఫండ్ సంబంధిత సర్వీసుల కోసం త్వరలో వాట్సప్ సేవలను అందుబాటులోకి తేనుంది. దేశ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో వాట్సప్‌ను వినియోగిస్తున్న నేపథ్యంలో ఈ యాప్ ద్వారా కోట్లాదిమంది చందాదారులను చేరుకోవడం సులభతరం అవుతుందన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు.**

పీఎఫ్ బ్యాలెన్స్, చివరి ఐదు లావాదేవీలు, క్లెయిమ్ స్టేటస్ వంటి వివరాలు వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు. గ్రీన్ టిక్ మార్క్ కలిగిన ఈపీఎఫ్ఓ వాట్సప్ నంబర్‌కు 'హలో' అని మెసేజ్ చేయడం ద్వారా ఈ సేవలు పొందొచ్చు. యూఏఎన్‌తో అనుసంధానం అయిన మొబైల్ నంబర్ ద్వారా ఈ సేవలు లభిస్తాయి. ఈపీఎఫ్ఓ నుంచి సందేశాలు సైతం స్థానిక భాషల్లో ఎప్పటికప్పుడు అందుకోవచ్చు. ఆటోమేటెడ్ సిస్టమ్స్ ద్వారా 24/7 వాట్సప్‌లో సేవలు లభిస్తాయని మంత్రి తెలిపారు. రాబోయే నెల రోజుల్లో ఈ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

**త్వరలోనే యూపీఐ ద్వారా విత్‌డ్రా**

యూపీఐ ద్వారా పీఎఫ్ నిల్వలను విత్‌డ్రా చేసుకునే సదుపాయం కూడా త్వరలోనే అందుబాటులోకి రానుందని కేంద్రమంత్రి తెలిపారు. యూపీఐ పేమెంట్ గేట్‌వే ద్వారా ఈపీఎఫ్ నిధులను ఉపసంహరణ ప్రక్రియను విజయవంతంగా పరీక్షించినట్లు చెప్పారు. ఈ లావాదేవీలు నిర్వహించేందుకు యూపీఐ పిన్ అవసరం అవుతుందని, అలా విత్‌డ్రా అయిన మొత్తం బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. ఆపై ఏటీఎం లేదా యూపీఐ ద్వారా నగదును తమ అవసరాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ సేవలు సజావుగా అందుబాటులోకి తెచ్చేందుకు సాఫ్ట్‌వేర్ లోపాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఈ సేవలు అందుబాటులోకి వస్తే ఏడు కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందన్నారు.

# మెటా భారీ లేఆఫ్స్

## 10శాతం ఉద్యోగులకు లేఆఫ్‌లు.. 7వేల మందికి ఏఐ రోల్స్: మెటా

కృత్రిమ మేధపై దృష్టిపెడుతోన్న టెక్ దిగ్గజాలు ఈ ఏడాది కూడా ఉద్యోగుల తొలగింపులు కొనసాగిస్తున్నాయి. ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా కూడా భారీ లేఆఫ్‌లను ప్రకటించింది. ఆ ప్రణాళికలకు సంబంధించిన వివరాలను తాజాగా ఉద్యోగులకు వెల్లడించింది. కంపెనీలో 10శాతం మందిపై వేటు వేసింది. మే 20 నుంచి ఈ లేఆఫ్‌లు ప్రారంభం కానున్నట్లు తెలిపింది. అదే సమయంలో 7000 మంది ఉద్యోగులను ఏఐ విధుల్లోకి మార్చనున్నట్లు పేర్కొంది.
ఈ మేరకు మెటా హెచ్‌ఆర్ చీఫ్ జానెల్లె గేల్ ఉద్యోగులకు ఇంటర్నల్ మెమో పంపారు. ''ఏఐ విధివిధానాలకు అనుగుణంగా చాలా సంస్థలు పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపట్టాయి. మనం కూడా ఆ మార్పులను అమలుచేయాల్సిన దశలో ఉన్నాం. ఇందులోభాగంగానే 10శాతం ఉద్యోగులకు లేఆఫ్‌లు విధించాలని నిర్ణయించాం. మేనేజర్ స్థాయి విధుల్లో ఉన్నవారిని పూర్తిగా పక్కనబెడతాం. ఇక, దాదాపు 7వేల మంది ఉద్యోగులను ఏఐ సంబంధిత కొత్త ప్రాజెక్టుల్లోకి మార్చనున్నాం. ఇప్పటికే కొంతమంది ట్రాన్స్‌ఫర్లు పూర్తయ్యాయి. మిగిలిన వారికి మే 20 నుంచి అప్‌డేట్లు వస్తాయి. ఇక, ఈ పునర్వ్యవస్థీకరణ ప్రణాళికల్లో భాగంగా 6వేల కొత్త రోల్స్‌ను తీసుకురానున్నాం'' అని గేల్ తన మెమోలో వెల్లడించారు.

**వ్యయాలు తగ్గిద్దాం.. ఈవీలకు మారదాం**

మార్చి చివరికి ప్రపంచవ్యాప్తంగా మెటాకు దాదాపు 78 వేల మంది ఉద్యోగులున్నారు. ఇందులో 10శాతం అంటే.. దాదాపు 8 వేల మందిని కంపెనీ ఉద్యోగం నుంచి తొలగించనుంది. తాజా ప్రకటన ప్రకారం చూసుకుంటే.. ఈ లేఆఫ్‌లు, ట్రాన్స్‌ఫర్లు కలిపి సంస్థలోని మొత్తం 20శాతం సిబ్బందిపై ప్రభావం పడనుంది. ఈ ఏడాది చివర్లో మరికొంతమంది ఉద్యోగులను తొలగించేందుకు కంపెనీ ప్రణాళికలు చేస్తున్నట్లు




సమాచారం.
కాగా.. 2022–2023 తర్వాత కంపెనీ చేపట్టిన అతిపెద్ద తొలగింపులు ఇవే కావడం గమనార్హం. 2022 చివర్లో 11 వేల మందికి లేఆఫ్‌లు ఇచ్చింది. ఆ తర్వాతి ఏడాదే 10వేల మందిని విధుల్లో నుంచి తీసేసింది. మెటా (Meta) ప్రస్తుతం ఏఐ రంగంలో విస్తృతంగా పెట్టుబడులు పెడుతోంది. ఇందులోభాగంగా 2028 నాటికి డేటా సెంటర్ల ఏర్పాటుకోసం 600 బిలియన్ డాలర్లు వెచ్చించాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కంపెనీ ఇటీవల వెల్లడించింది. ఈ క్రమంలో వ్యయ నియంత్రణ చర్యలు చేపడుతోంది.

**ఆ బ్యాంక్‌లో 15శాతం లేఆఫ్‌లు..**

మరోవైపు, బ్రిటన్‌కు చెందిన మల్టీనేషనల్ బ్యాంక్ స్టాండర్డ్ ఛార్టర్డ్ పీఎల్‌సీ కూడా లేఆఫ్‌లు ప్రకటించింది. 2030 నాటికి సంస్థలో 15 శాతానికి పైగా ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది. వారి స్థానంలో ఏఐ ఏజెంట్లను వినియోగించనున్నట్లు తెలిపింది. అంటే దాదాపు 8వేల మందిపై ఈ తొలగింపుల ప్రభావం పడనుంది.




# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో ఓఎంసీలకు ఊరట

పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.3 చొప్పున పెంచిన తర్వాత ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల (ఓఎంసీలు) తమ రోజువారీ నష్టాలను దాదాపు పావు వంతు తగ్గించుకోగలిగాయని కేంద్ర చమురు మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ పెంపుతో రోజుకు దాదాపు రూ.1,000 కోట్ల వరకు చేరిన నష్టాలు ఇప్పుడు రూ.750 కోట్లకు తగ్గాయని మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ వెల్లడించారు. అయితే, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు ఇంకా అధికంగానే ఉండటం, రూపాయి బలహీనపడటం వల్ల దేశీయ ఇంధన ధరలు ఖర్చుల రికవరీ స్థాయికి ఇంకా చేరలేదన్నారు. ప్రస్తుతానికి ప్రభుత్వం నుంచి ప్రత్యేక సబ్సిడీ లేదా బెయిలౌట్ ప్యాకేజీపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్రం స్పష్టం చేసింది. ప్రభుత్వ ఎక్సైజ్ సుంకం తగ్గింపు, తాజా ధరల పెంపు కారణంగా పెట్రోల్‌పై నష్టం లీటరుకు సుమారు రూ.10కి, డీజిల్‌పై రూ.13కి తగ్గిందని క్రిసిల్ అంచనా వేస్తోంది. అయినప్పటికీ, ఈ సంక్షోభం ప్రారంభమైనప్పటి నుంచి మే నెలాఖరు నాటికి ప్రభుత్వ రంగ ఓఎంసీల మొత్తం నష్టాలు రూ.1 లక్ష కోట్లను దాటే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇంధన ధరల పెంపు చమురు కంపెనీలకు తాత్కాలిక ఊరటనిచ్చినా, దీని ప్రభావం ద్రవ్యోల్బణంపై కనిపించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## బైకును ఢీకొన్న వ్యాను

### ఒకరు దుర్మరణం

### ముగ్గురికి తీవ్ర గాయాలు



**ఆమనగల్లు, మే 18(నినాదం):** రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందగా మరో ముగ్గురు చిన్నారులకు తీవ్ర గాయాలైన సంఘటన హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి రంగారెడ్డి జిల్లా కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. సీఐ సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన ఎరుకల ప్రశాంత్ ( చింటు) (23) కడ్తాల్ నుండి హైదరాబాద్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కొల్లాపూర్ నుండి మామిడికాయల లోడుతో వస్తున్న అశోక్ లేలాండ్ ఆటో వీరు ప్రయాణిస్తున్న బైక్ ను వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్రశాంత్ అక్కడికక్కడే దుర్మరణం చెందగా ముగ్గురు చిన్నారులు ఉదయ్ , కీర్తి, భాను తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన స్థలానికి కడ్తాల్ పోలీసులు చేరుకొని గాయపడ్డ చిన్నారులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలంలో మృతి చెందిన ప్రశాంత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ సైదిరెడ్డి తెలిపారు.

## ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయాలి

తెలంగాణ నేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మౌలానా

యూనియన్ ఎన్నికలు ముఖ్యం కాదు

నేషనల్ మజ్దూర్ యూనియన్ పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి

సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలి.. అపాయిశీట్ డే ప్రకటన చేయాలి

1963 నాటి కార్మిక చట్టాలను మార్పు చేయాలి



**సిద్ధిపేట/ బ్యూరో, నినాదం :** మేడే కార్మిక దినోత్సవ రోజున అభినందన సభలో తెలంగాణ ముఖ్యమంత్రి నివాసంలో అన్ని యూనియన్ల ప్రతినిధుల సమావేశంలో అన్ని సంఘాలు ఏకాభిప్రాయం ఉంటే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయుటకు సిద్ధంగా ఉన్నాం అని చెప్పిన సందర్భంగా తెలంగాణ నేషనల్ మజ్దూర్ యూనియన్ పక్షాన కార్మికుల మరియు అమరవీరుల చిరకాల ఆకాంక్ష "ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం" చేయాలని, "కార్మిక సంఘాల ఎన్నికలు లేకుండా విలీన కమిటీలో అన్ని రిజిస్టర్ సంఘాలకు ప్రాతినిధ్యం" కల్పించి జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా "అపాయింట్ డే" ప్రకటన చేయాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి.మౌలానా మంగళ వారం రోజున పత్రికా ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆర్టీసీలో మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టిన తర్వాత చిన్న చిన్న తప్పిదాలకు కార్మికులు చాలా ఇబ్బంది గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1963 నాటి కార్మిక చట్టాలను మార్పు చేసి టికెట్ తీసుకుని పూర్తి బాధ్యత (రైల్వే లాగా)ప్రయాణికులను చేసి సస్పెన్షన్,రిమూవల్ లేని సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు.విలీనం చేసే ముందు కార్మికులకు రావాల్సిన ఆర్థిక అంశాలు పరిష్కరించి ఎస్ఆర్బిఎస్, ఎస్బిటి ,గ్రాడ్యుటి, తార్నాక హాస్పిటల్ వైద్య సౌకర్యం ఆర్టీసీలో ఉన్న సౌకర్యాలు ప్రయోజనాలు యధావిధిగా కొనసాగించాలన్నారు.

## జనగణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

### సమీక్ష సమావేశంలో జోనల్ కమిషనర్ కే సత్యనారాయణ




**చార్మినార్, మే 19 ( నినాదం)** :ప్రభుత్వ ఆదేశాల మేరకు జనగణ ప్రక్రియను మరింత వేగవంతం చేసి సమగ్ర సమాచారంతో సకాలంలో పూర్తి చేసేందుకు సూపర్వైజర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ కే .సత్యనారాయణ ఆదేశించారు. చాంద్రాయణగుట్ట నర్కీ పూల్ బాగ్‌లోని జోనల్ కార్యాల యంలో ఆయన మంగళవారం జనగణన ప్రక్రియ పనితీరుపై సంతోష్ నగర్ సర్కిల్ కి చెందిన జనగణన ఎన్యుమరేషన్ సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనగణన ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మొత్తం 34 ప్రశ్నలను అడిగి తప్పని సరిగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఎన్యుమరేషన్ ప్రక్రియలో ఎక్కడ ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ సమగ్ర సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఎన్యుమరేషన్ సూపర్‌వైజర్లు ఫీల్డ్ సిబ్బందిని నిరంతరం పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంతోష్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ భాస్కర్ రెడ్డి, ఇంచార్జ్ ఏ యం సీ నరహరి, సూపర్వైజర్లు, సంబంధిత ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రాణదాతగా నిలిచిన డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్

ఆపదలో ఉన్న మహిళకు జీవం పోసి ఆదుకున్న పవన్ సాయి హాస్పిటల్స్ యజమాన్యం

డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ కి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపిన కుటుంబ సభ్యులు



**ఎల్ బినగర్, నినాదం:** ఓ వైద్యుడు దేవుడయ్యాడు. ఆపదలో ఉన్న ఓ అభాగ్యురాలికి వైద్యం అందించి జీవం పోశాడు. వైద్య వృత్తికి ది క్చుచిగా నిలిచాడు. వైద్యో నారాయణ హరి అనే పదానికి ఆయనే స్ఫూర్తిగా నిలిచి ఓ మహిళ ప్రాణాన్ని కాపాడాడు. కార్పొరేట్ హాస్పిటల్ కి అయినప్పటికీ స్ఫూర్తిదాయక మానవతా విలువలతో అందరికీ ప్రముఖ వైద్య నిపుణులు ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఆదర్శంగా నిలిచాడు. వివరాల్లోకి వెళితే.. శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన వేముల పార్వతమ్మ ఉన్నట్టుండి అకస్మాత్తుగా కిందపడి కడుపులో ఉన్న ప్లీహం పగిలి తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో పాటు కడుపు నొప్పితో ఆమె తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంది. వెంటనే కుటుంబ సభ్యులు హుటాహుటిన ఎల్బీనగర్ లోని పవన్ సాయి హాస్పిటల్ అధినేత ప్రముఖ వైద్యులు అలేటి శ్రీనివాస్ గౌడ్ ని సంప్రదించగా వెంటనే అక్కడనుండి పవన్ హాస్పిటల్ కి పేషెంట్ని తరలించారు. అనంతరం చికిత్స అందించి అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం అందించి ప్రాణాపాయస్థితి నుండి మహిళ నిండు ప్రాణాన్ని కాపాడారు. అనంతరం ఆనందంగా పెషేంట్ ని ఇంటికి పంపించారు. ఈ సందర్భంగా డా.శ్రీనివాస్ గౌడ్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నేటి కాలంలో కూడా ఇలాంటి వైద్యులు ఉన్నారంటే ప్రజల ప్రాణాలకు కచ్చితంగా భరోసా ఉంటుందని గ్రామస్తులు వ్యాఖ్యానించారు. పవన్ సాయి ఆస్పత్రిలో గతంలో కూడా అతి క్లిష్టమైనటువంటి ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించడంలో డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ సిద్ధవస్తుడని గ్రామస్తులు తెలిపారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ మండలంలో రూ. 3 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**రాజేంద్రనగర్, మే19 (నినాదం):** నిరుపేద కుటుంబాల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండల పార్టీ సీనియర్ నాయకులు కే. చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు దాదాపు రూ. 3 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరము లాంటిదని నిరంతరం ప్రజల క్షేమమే ధ్యేయంగా, అభివృద్ధి ప్రదాతగా పనిచేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకమర్రి మహేందర్ ముదిరాజ్, సర్పంచులు ప్రభాకర్ గౌడ్,బాలు ముదిరాజ్,పి నరసింహ, నార్సింగ్ మార్కెట్ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, ఉప సర్పంచ్లు,దండు శివ శ్రీశైలం, మాజీ సర్పంచులు దండు ఇస్తరి, సతీష్ యాదవ్, కర్రే నరసింహ, బిక్షపతి, జగన్ గౌడ్, మహేష్,రాజు గౌడ్, సిద్దిక్,శివ, జుర్కి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక వసతులు త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు సహకరించాలి

బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 19 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజాంపేట్, బాచుపల్లి, కైసర్ నగర్, దుండిగల్, డి. పోచంపల్లి, బహదూర్‌పల్లి, దేవేందర్ నగర్ ప్రాంతాలకు చెందిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాలలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానందం బంధిత శాఖల అధికారులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో హౌసింగ్ బోర్డు, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ, మున్సిపాలిటీ, ఇంజనీరింగ్ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొని సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ దూర దృష్టితో సకల సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి వేలాది మంది పేద కుటుంబాలకు అందజేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ ఇళ్ల సముదాయాల్లో నివసిస్తున్న లబ్ధిదారులకు అవసరమైన కనీస మౌలిక వసతులు సకాలంలో కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా జీవించేందుకు అవసరమైన మౌలిక వసతులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, వీధిదీపాల ఏర్పాటు, రహదారుల అభివృద్ధి, రవాణా సౌకర్యాల కల్పన వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యంతో తీసుకోవాలని సూచించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా రోజుకు రెండు సార్లు తాగునీటిని విడుదల చేసేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.విద్యుత్ సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించి, కాలనీల్లో తగినంత వీధిదీపాలను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద భద్రతా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని సూచించారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ప్రతి లబ్ధిదారుడికి సొంతింటి భరోసా కలిగించే విధంగా ఇంటి నెంబర్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.సముదాయాల్లో నివసిస్తున్న ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని దేవాలయం, మసీదు, చర్చి వంటి ప్రార్థనా మందిరాల, వైకుంఠ ధామాల నిర్మాణానికి తగిన స్థలాలను కేటాయించాలని అధికారులను కోరారు.లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పరిష్కరించి, డబుల్ బెడ్‌రూమ్ కాలనీలను ఆదర్శవంతమైన నివాస సముదాయాలుగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ సమావేశంలో నిజాంపేట్, బాచుపల్లి, కైసర్ నగర్, దుండిగల్, డి. పోచంపల్లి, బహదూర్‌పల్లి ప్రాంతాలకు చెందిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గాజుల రామారం ఉప కమిషనర్, ఇంజనీరింగ్ శాఖ, హౌసింగ్ బోర్డు, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ, మున్సిపాలిటీ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## జానపద గేయాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



**వికారాబాద్, మే 19(నినాదం):** వికారాబాద్ మండలం, ఫుల్ మద్ది గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు భాస్కర్ కుమారుడు వినీత్ రూపొందించిన జానపద పాట ఓ పిలగో రాజిరెడ్డి ని మంగళవారం వికారాబాద్ లో మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ జానపద పాటలు మన భారతదేశ సాంస్కృతిలో భాగమని, ఈ కళలను ఆదరించాలని కోరారు. అదేవిధంగా భవిష్యత్తులో వినీత్ ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేసి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### పనులు ప్రారంబించాలని అధికారులకు

## సూచించిన మాజీ కార్పొరేటర్



**మల్కాజిగిరి, మే 19( నినాదం) :** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ సీసీ రోడ్డు పనులు గత కొన్ని రోజులుగా ఆగిపోవడం జరిగగా, మంగళవారం మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ సంబంధిత అధికారులు ఏసీపీ శ్రీనివాస్, ఈఈ లక్ష్మణ్, రోడ్డు మెజర్మెంట్ సంబంధిత, ఇంటి ఓనర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే రోడ్డు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీ ఈ లౌక్య, ఏ ఈ దివ్య జ్యోతి, కాలనీ వాసులు శ్రీమాన్ నారాయణ, ఓం రాజ్, చంద్ర కాంత్, బాబు సత్యనారాయణ, కిషోర్, మధు గౌడ్, పాల్గొన్నారు.

## ఘనంగా అందెలోవ కుమార్ జన్మదిన వేడుకలు

లోవకుమార్‌కు శాలువా కప్పి, కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 19 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అందె లోవ కుమార్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, అభిమానులు, స్నేహితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి వ్యాపార భాగస్వామి, ఆత్మీయ సన్నిహిత స్నేహితుడు అందె లోవకుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా షాపూర్ నగర్ లోని ఎం పీ ఎల్ ఇన్ఫ్రా ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో జరిగిన జన్మదిన వేడుకల్లో పాల్గొని లోవకుమార్ కు శాలువా కప్పి, కేక్ కట్ చేయించి, మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లోవకుమార్ సన్నిహితులు, ఎం పి ఎల్ ఇన్ఫ్రా ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగులు పాల్గొని పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. భవిష్యత్తులో అందె లవ కుమార్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో, రాజకీయంగా, వ్యాపార పరంగా ఎంతో పురోభివృద్ధి సాధించాలని ప్రభుత్వంలోని ఉన్నత నాయకులచే మన్ననలు పొందుతూ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగినప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటారు

విద్యార్థులు అభ్యసన నైపుణ్యాలను అలవర్చుకోవాలి

విద్యార్థులకు అభ్యసనం కూసువిద్య

బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు సరిత





**జవహర్ నగర్, మే 19 (నినాదం):** విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగినప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటా రని విద్యార్థులు వారి విద్య అభ్యసనంలో నైపుణ్యాలను అలవర్చుకోవాలని విద్యార్థులకు "అభ్యసనమే కూసు విద్య"(ప్రాక్టీస్ మేడ్ ఫర్ఫెక్ట్) అని బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు సరిత పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పీఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు సరిత మంగళవారం సందర్శించారు. అనంతరం సమ్మర్ క్యాంపులో పాల్గొంటున్న విద్యార్థులు, ఎస్ ఎస్ సి ఫెయిల్ స్టూడెంట్స్ కి నిర్వహిస్తున్న రెమిడీయల్ విద్యార్థులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యా అభ్యసనంలో క్రమశిక్షణతో ముందుకు సాగాలని క్రమశిక్షణ మనిషిని ఉన్నత స్థానంలోకి తీసుకువస్తుందని, విద్యార్థులు తమ అభ్యసన నైపుణ్యాలను మెరుగుపరచుకొని విద్యలో ఉన్నత స్థానాలకు చేరుకుంటేనే సమాజంలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో ఉన్న కంప్యూటర్ క్లాసులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న ఆహారం భోజన పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మహమ్మద్ అజముద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలో మొదటి దశ అడ్మిషన్లు : ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రవీణ




**సంగారెడ్డి బ్యూరో, మే 19 ( నినాదం ):** తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో దోస్తు ద్వారా మొదటి దశలో కేటాయించిన సీట్లకు అడ్మిషన్లు జరుగుచున్నయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపినారు.తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో దోస్తు ద్వారా మొదటి దశ లో సీటు వచ్చిన విద్యార్థులు తప్పనిసరిగా ఆన్లైన్లో మీ సమీపములోని మీ సేవ కేంద్రాల ద్వారా గాని, ఆన్లైన్ సెంటర్లలో గాని సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని ,అప్పుడే మీ సీటు రిజర్వ్ అవుతుందని ప్రిన్సిపల్ తెలిపినారు. ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవడానికి ఈనెల 23వ తేదీ వరకు అవకాశం ఉందని, కళాశాలలో సీటు వచ్చినటువంటి విద్యార్థులు తప్పనిసరిగా 23 లోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని తెలిపినారు. అదేవిధంగా దోస్త్ రెండవ దశ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకునేవారు కళాశాలలోని ఏఐడీపీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని, ఈ కోర్సులలో చేరే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపినారు. కళాశాలలో బీకాంలో బీ.కాం. హెచ్.ఆర్; బీ.కాం. బి.ఎఫ్.ఎస్.ఐ; బి.బి. ఏ. రిటైలింగ్; బి ఫార్మసీ కోర్సులు ఏడీపీ కోర్సులని, వీటికి అప్లై చేసుకుంటే రెండు సంవత్సరాలు కళాశాలలో చదివి, మూడవ సంవత్సరము సంబంధిత కంపెనీలలో, ఇతర కంపెనీలు గాని ఉద్యోగం పొందడానికి అవకా శం ఉంటుందని తెలిపినారు. ఈ కోర్సులలో చేరిన విద్యార్థులు చివరి సంవత్సరం నెలకు 5000 నుండి 10000 రూపాయల వరకు స్టైపండు పొంది అవకాశం ఉందని తెలిపినారు. కావున రెండవ దశ అడ్మిషన్ లకు దరఖాస్తు చేసుకునే వారు పై ఏడిపి కోర్సులతోపాటు కళాశా లలోని ఇతర కోర్సులకు కూడా దరఖాస్తు చేసుకో వచ్చని తెలిపినారు. దరఖాస్తులు చెయ్యడంలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతే తారా కళాశాల లోని జిల్లా దోస్త్ సెంటర్ ని సంప్రదించాలని కోరారు.

## పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళులు



**దుబ్బాక మే 18 (నినాదం) :** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య గారి 41వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అలాగే రఘోత్తంపల్లి, గంభీర్‌పూర్ గ్రామాలలో కూడా సుందరయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్, దుబ్బాక రూరల్ మండల కార్యదర్శి ఎస్. నవీన్ మాట్లాడుతూ సుందరయ్య గారు దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలోనే కాకుండా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కూడా ఆయన విశేష పాత్ర వహించారని కొనియాడారు. పేద ప్రజల హక్కుల కోసం, కార్మికులు, రైతులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహానేతగా సుందరయ్య గారిని అభివర్ణించారు. నేటి తరాలు కూడా ఆయన ఆశయాలను, త్యాగాలను స్మరించుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్‌కు సైతం సైకిల్‌పై వెళ్లిన నిరాడంబర నాయకుడిగా ఆయన ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అంటరానితనం నిర్మూలన కోసం సహపంక్తి భోజనాలు నిర్వహించి సామాజిక సమానత్వానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తిత్వం సుందరయ్య గారిదని తెలిపారు. ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆయన సేవలను యావత్ ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు. దేశంలో కార్పొరేట్ దోపిడీ, మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ సమైక్యతను కాపాడుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కే. వెంకటలక్ష్మి, ఎండీ సాజిద్, మల్లేశం, ఎండీ సాదిక్, దినేష్, శ్రీనివాస్, ప్రశాంత్, శ్రీకాంత్, రాజిరెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు ఎమ్మెల్యేకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



**అమీన్ పూర్, మే 19,(నినాదం):** పటాన్‌చెరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డికి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పుష్పగుచ్ఛం అందించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరి చంద్రకళ గోపాల్, మంజుల ప్రమోద్ రెడ్డి, బోయిని బాలమణి బాలరాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, చౌటకురి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, దాసు యాదవ్, ఐలాపూర్ నర్సింగ్ రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అకాల వర్షాలు.. ఆందోళనలో అన్నధాతలు

ఉరుములు మెరుపులు,ఈదురుగాలులు, వడగండ్ల తో కూడిన భారీ వర్షం

తడిసిన ధాన్యం తడిసిన ధాన్యానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే అంటున్న రైతులు



**కొడంగల్, మే,19(నినాదం) :** మంగళవారం సాయంత్రం వేళ కొడంగల్ నియోజకవర్గ పరిధిలో అకాల వర్షాలు కురవడంతో ధాన్యం కుప్పలు తడిసి పోయాయి. దీంతో అన్నధాతలు ఆందోళనలు చెందుతున్నారు. వరి పంట కోతలు కోసి నెలరోజులు గడుస్తున్నా కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, ప్రభుత్వ నిర్లక్ష్యమే తమ ధాన్యం తడిసిందంటూ రైతులు వాపోతున్నారు. తడిసిన ధాన్యం ను ఇకనైనా ఆలస్యం చేయకుండా, తరుగు తీయకుండా రేపటి లోపు కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు.రేపటి లోపు కొనుగోలు చేయకపోతే తడిసిన ధాన్యం మొలకెత్తుందనీ,ఆరుగాలం కష్టించి పండించిన పంట కోసి ధాన్యం కుప్పలు పెడితే, నోటికాడికి వచ్చిన కూడు చేజారినంత పనిఅవుతుందనీ రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రైతుల పట్ల ప్రభుత్వానికి ఇంత నిర్లక్షం ఎప్పుడూ చూడలేదంటూ వాపోతున్నారు.

**తడిసిన ధాన్యానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం**

**శేరినారాయణ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి**

అకాల వర్షాలతో తడిసిన ధాన్యానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బొంరాస్ పేట్ మండల వైస్ ఎంపిపి శేరినారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు వరికోతలు కోసి ధాన్యం కుప్పలు పెట్టుకుని నెలరోజుల నుండి ఎర్రటి ఎండలో పడిగాపులు కాస్తుంటే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో చొరవ తీసుకోలేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకులుగా రైతుల పక్షాన బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టిన కూడా ప్రభుత్వం తన మొద్దునిద్రను వీడకుండా, నేడు రైతుల ధాన్యం తడిసేందుకు కారణం అయ్యిందని ఆరోపించారు. రేపటి లోపు ధాన్యం కొనుగోలు చేయకపోతే తడిసిన ధాన్యం మొలకెత్తుందనీ, రైతులు తీవ్రంగా నష్టపోతారని గుర్తుచేశారు.



## జన గణనలో గందరగోళం..!

- 26 వార్డుల్లో ఎన్యూమరేటర్లు ఎవరు..?
- వివరాలు వెల్లడించని మున్సిపల్ అధికారులు..

**మెట్‌పల్లి, మే 19: ( నినాదం)**

మెట్ పల్లి మున్సిపాలిటీలో కొనసాగుతున్న జనగణన--2027 హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్ ప్రక్రియపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలోని 26 వార్డులకు నియమించిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల వివరాలను అధికారులు బహిర్గతం చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు, నివాస సమాచారం, ఆర్థిక పరిస్థితికి సంబంధించిన వివరాలను సేకరిస్తున్న సిబ్బంది ఎవరు..? వారికి అధికారిక గుర్తింపు ఉందా..? ఏ వార్డుకు ఎవరిని కేటాయించారు..? అనే అంశాలపై ప్రజలకు స్పష్టత లేకపోవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది.జనగణన వంటి కీలక ప్రభుత్వ కార్యక్రమంలో పారదర్శకత పాటించాల్సిన అధికారులు మాత్రం వివరాలు వెల్లడించకుండా మౌనం పాటిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలకు ముందస్తు సమాచారం, అవగాహన కల్పించాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్‌ను సంప్రదించేందుకు ప్రయత్నించగా స్పందించలేదు. టి.పి.బి.ఓ యమునను వివరణ కోరగా స్పష్టత లేని సమాధానాలు ఇచ్చినట్లు తెలిసింది. కొన్ని వార్డుల్లో సర్వే పనులు కొనసాగుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ ఎన్యూమరేటర్లు కనిపించకపోవడం ప్రజల్లో మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. "ఐడీ కార్డులు చూపించకుండా వివరాలు అడుగుతున్నారు.. వివరాలు ఎలా ఇవ్వాలి..?" అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వార్డు వారీగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల జాబితాను విడుదల చేసి, అధికారిక గుర్తింపు వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

**బిజిగిరి షరీఫ్ దర్గాలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఏసిపి**

**జమ్మికుంట, మే 19 (నినాదం)**

బిజిగిర్ షరీఫ్ దర్గాలో ఈనెల 28వ తారీకు నాడు జరిగే ఉరుసు ఉత్సవాల సందర్భంగా హుజరాబాద్ ఏసిపి మాధవి ,జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ బిజిగిర్ షరీఫ్ గ్రామ సర్పంచ్ రాచపల్లి వనజ-రాజయ్య కలిసి దర్గా కమిటీ వారు అమర్చిన పది సీసీ కెమెరాలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ ఏసీబీ మాధవి సిఐ రామకృష్ణ గౌడ్ సర్పంచ్ రాచపల్లి వనజ-రాజయ్య, వార్డు సభ్యుడు నయీముద్దీన్ కు శాలువాతో సన్మానించినారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ దర్గాకు వచ్చే భక్తుల భద్రత కోసం దర్గా వద్ద సీసీ కెమెరాలు అవసరమని దర్గా కమిటీకు వివరించగా వారు తక్షణమే స్పందించి అమర్చినందుకు కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్‌కు ఏసిపి శాలువాతో సన్మానించి అభినందించినారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, సభ్యులు సర్వర్, అలీ షరీఫ్, అజ్మత్, రెహాన్, అయాన్ తదితరులు పాల్గొన్నారు

## ఏంపి అరవింద్ వ్యాఖ్యలు బాధ్యతారాహితం

**తెలంగాణ మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి**

కరీంనగర్, మే 20(నినాదం)



నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమైనవని తెలంగాణ మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తీవ్రంగా విమర్శించారు. మంగళవారం అశోక్‌నగర్‌లోని తన నివాసం నుంచి విడుదల చేసిన ప్రకటనలో ఆయన స్పందించారు. రాజకీయ విమర్శలు ప్రజా సమస్యల పైనే ఉండాలని, రాజ్యాంగ హోదాల్లో ఉన్న నాయకులపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అరవింద్ వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ అధిష్టానం సీరియస్‌గా తీసుకొని తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై అసభ్యకరంగా మాట్లాడితే కాంగ్రెస్ శ్రేణులు సహించవని హెచ్చరించారు. 2034 వరకు రేవంత్ రెడ్డియే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేరు, పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారిని రాజకీయ విమర్శల్లోకి లాగడం తగదన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులకు భారతీయ జనతా పార్టీ కీలక పదవులు ఇచ్చిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తు చేశారు.ధర్మపురి అరవింద్ రాజకీయ ప్రస్థానంపై కూడా శ్రీరామ్ చక్రవర్తి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ వల్లే ఆయన కుటుంబానికి రాజకీయ గుర్తింపు వచ్చిందన్నారు. రెండు సార్లు ఎంపీగా అవకాశం లభించిన తర్వాత నిజామాబాద్ అభివృద్ధికి చేసిన పనులు ఏమిటో ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. ప్రజా సమస్యలు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించిన ఆయన, వ్యక్తిగత విమర్శలు రాజకీయ హుందాతనానికి విరుద్ధమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను అరవింద్ బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## అక్రమ లాడ్జీలపై ఉక్కుపాదం

**నిబంధనలు బేఖాతరు.. విజయలక్ష్మి గెస్ట్ హౌస్ సీజ్**

**ధర్మపురి. మే 19 (నినాదం)**

ధర్మపురి పట్టణంలో నిబంధనలను తుంగలో తొక్కి నడుస్తున్న లాడ్జీల వ్యవహారం ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. ట్రేడ్ లైసెన్స్ లేకుండా గెస్ట్ హౌస్ నిర్వహించడం, వచ్చిన వారి వివరాలు నమోదు చేయకపోవడం, ఆధార్ కార్డులు తీసుకోకపోవడం, సీసీ కెమెరాలు సక్రమంగా లేకపోవడం వంటి తీవ్రమైన ఉల్లంఘనలతో విజయలక్ష్మి గెస్ట్ హౌస్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. చివరకు మున్సిపల్ అధికారులు రంగంలోకి దిగి గెస్ట్ హౌస్‌ను సీజ్ చేశారు.

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ కె. పురుషోత్తం రెడ్డి ఆదేశాలతో ధర్మపురి సీఐ , ఎస్ఐ పోలీసుల బృందం ఇటీవల లాడ్జిలు, గెస్ట్ హౌస్‌లపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో విజయలక్ష్మి గెస్ట్ హౌస్‌లో నిబంధనల ఉల్లంఘనలు బట్టబయలయ్యాయి. గదులు తీసుకున్న వారి పూర్తి వివరాలు లేకపోవడం పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురిచేసినట్లు సమాచారం."లాడ్జ్ నడుపుతున్నారా..? లేక అనుమానాస్పద కార్యకలాపాలకు అడ్డా కల్పిస్తున్నారా..?" అన్న స్థాయిలో అక్కడ పరిస్థితులు ఉన్నట్లు పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది. రికార్డులు లేకుండా గదులు ఇవ్వడం వెనుక ఎవరికి అండ ఉందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

అంతేకాదు.. కమర్షియల్ భవనంలో డొమెస్టిక్ విద్యుత్ మీటర్ల వినియోగం కూడా బయటపడటంతో విద్యుత్ శాఖకు పోలీసులు ఫిర్యాదు చేశారు. దీనిపై కూడా చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. అంతే కాక ధర్మపురి పట్టణంలో దేవస్థానం వెనక వైపున , రామలింగేశ్వర ఆలయ పరిసరాల్లో కొందరు లాడ్జీల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా పక్కనపెట్టి వ్యాపారం సాగిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గుర్తింపు కార్డులు లేకుండా గదులు ఇవ్వడం వల్ల నేరగాళ్లు, అసాంఘిక శక్తులకు ఆశ్రయం లభించే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

ఇకపై నిబంధనలు పాటించని లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లపై వరుస దాడులు కొనసాగుతాయని, అవసరమైతే సీజ్ చర్యలు కూడా తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్ఐ జి. మహేష్ రిక్విజేషన్ మేరకు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ మరియు సిబ్బంది లాడ్జిని సీజ్ చేసారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..

- జర్నలిస్టులు తీసుకున్న నిర్ణయానికి అభినందిస్తున్న...
- ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా జర్నలిస్టులు పని చేయాలి
- ప్రమాద భీమా పోస్టల్ బాండ్ అందజేసిన ప్రణవ్..



**జమ్మికుంట, మే 19 (నినాదం)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని,ప్రజా క్షేత్రంలో పనిచేసే మీడియా మిత్రులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.మంగళవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని హుజురాబాద్ క్లబ్ లో మీడియా సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు.దీనికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన చిర్ర సుదర్శన్ కుటుంబానికి ప్రమాద భీమా పోస్టల్ బాండ్ ద్వారా వచ్చిన ఇన్సూరెన్స్ బాండ్ ను బాధిత కుటుంబానికి ప్రణవ్ చేతుల మీదుగా అందజేశారు.రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబానికి పెద్ద దిక్కులా ప్రణవ్ వ్యవహరించడం అడిగిన వెంటనే యూనియన్ లో ఉన్న సభ్యులకు ఇన్సూరెన్స్ డబ్బులు కట్టడం ద్వారా ఒక కుటుంబానికి న్యాయం జరిగిందని భావోద్వేగానికి లోనయ్యారు.అలాగే హుజురాబాద్ పట్టణంలోని వివిధ పాఠశాలలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రణవ్ చేతుల మీదుగా సన్మానం చేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇలా అందరినీ ఒకే చోట కలవడం సంతోషంగా ఉందని విద్య,వైద్య విషయంలో ముందు ఉంటామని తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు,ప్రధాన కార్యదర్శి రవీందర్,హుజురాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు,మహిళ అధ్యక్షురాల్లు,జర్నలిస్టులు,సీనియర్ నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ..

- పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం
- రైతులకు ఇబ్బందులు వేయకుండా ఏర్పాట్లు చేయండి...
- అధికారులకు పాలకవర్గానికి సూచించిన ప్రణవ్..
- మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన యువనేత...



**జమ్మికుంట, మే 19 (నినాదం)**

కాంగ్రెస్ అంటే రైతు ప్రభుత్వమని, రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో మక్కల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. రైతులతో కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,5 మండలాలు కలిపి జమ్మికుంటలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ,రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడు తున్నామని తెలిపారు. ఇప్పటివరకు మార్క్ఫెడ్ ద్వారా సుమారు 72,500ల బస్తాలు,36,250 క్వింటాళ్ల మక్కలు కొనుగోలు చేశామని,సోమవారం ఒక్కరోజే 10 వేల బస్తాల మక్కలు కొనుగోలు చేశామని తెలిపారు.రానున్న రెండు, మూడు రోజుల్లో ఇక్కడున్న ముక్కలు పూర్తిగా కొనుగోలు చేసి, గోడౌన్స్ కి తరలించిన తరువాత మరల మార్కెట్ లో కొనుగోలు సజావుగా అయ్యేట్టు చూస్తామని తెలిపారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని మీ వెంట ప్రభుత్వం అధికారులు ఉన్నామని తెలిపారు. అనంతరం మార్క్ఫెడ్, జమ్మికుంట వ్యవసాయ పాలకవర్గంతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.మక్కలు త్వరగా కొనుగోలు అయ్యేలా సమన్వ యంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్న గంటి మల్లయ్య దేశిని కోటి అర్థిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వ రరావు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ గూడెం సారంగపాణి ములుగురి సదయ్య తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కిశోర బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

**హుజురాబాద్, మే 19 (నినాదం)**

హుజురాబాద్ పట్టణంలోని గాంధీ నగర్ యూపీఎస్ పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కిశోర బాలికల ఆరోగ్య పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని హాజరై 15 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఎనీమియా నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్‌బీ (హిమోగ్లోబిన్) రక్త పరీక్షల ప్రాముఖ్యతను వివరించిన ఆమె, బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పోషకాహారం తీసుకోవడం, ఐరన్ సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలను వినియోగించడం ద్వారా రక్తహీనత సమస్యను తగ్గించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బోరగాల మొగిలి, ఆశా వర్కర్లు, మెప్మా విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బాలికల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.



## వరద కాలువ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి...

**ప్రణవ్ బాబుకు వినతిపత్రం అందజేత**

**జమ్మికుంట, మే 19 (నినాదం)**

హౌసింగ్ బోర్డ్ వరద కాలువ సమస్య పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ కు మంగళవారం వినతి పత్రం అందించారు.జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో (6వ వార్డు) వరద కాలువ నిర్మాణం చేయకపోవడం వల్ల వర్షాకాలంలో హౌసింగ్ బోర్డ్ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వర్షాలు పడితే చాలు కాలనీవాసులు భయం భయంగా బతికే పరిస్థితి ఉంది వరద కాలువ లేకపోవడం వల్ల వర్షాలు పడితే ఇండ్లలోకి నీరు చేరి నిత్యవసర వస్తువులు ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా పాడై పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరద వస్తే కట్టుబట్టలతో ఇండ్ల నుండి బయటకు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు వర్షాలు వచ్చిన ప్రతిసారి ప్రజా ప్రతినిధులు అధికారులు వరద కాలువ నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చి వెళ్తున్నారని అధికారులు పనులు చేయడంలో జాప్యం చేస్తున్నారని తెలిపారు తమరు వరద కాలువ పనులకు నిధులు మంజూరు చేయించాలని కోరారు హౌసింగ్ బోర్డ్ ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకొని వరద కాలువ పనులు అయ్యేలా అధికారులకు సూచనలు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు బిజెపి హౌసింగ్ బోర్డ్ కాలనీ 6వ వార్డు అధ్యక్షులు ఎండి జాహిద నసీరోద్దీన్ తెలిపారు.

# 11 రోజుల్లోనే నగల దోపిడీ కేసు చేధన



**కరీంనగర్, మే19(నినాదం)**

కరీంనగర్ నగరంలోని పీఎంజే నగల దుకాణంలో ఇటీవల జరిగిన భారీ దోపిడీ కేసును కేవలం 11 రోజుల్లోనే చేధించి, అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసిన కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం, పోలీసు బృందాన్ని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి పోలీసు కమిషనరేట్‌లో గౌస్ ఆలంను కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పనిచేస్తోందన్నారు. దోపిడీ జరిగిన కొద్ది రోజుల్లోనే నిందితులను పట్టుకోవడం పోలీసుల కట్టుదిట్టమైన పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. పోలీసులు ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తుంటే, ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేయడం బాధాకరమన్నారు. పోలీసు వ్యవస్థపై రాజకీయ నాయకులు గౌరవంతో వ్యవహరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నేరస్తులు ఎంతటి వారైనా తప్పించుకో లేరని, ఈ ఘటన దానికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, తాడిజెర్రి సర్పంచ్ రామిడి రాజిరెడ్డి, కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు నూనె గోపాల్ రెడ్డి, నాయకులు వంగల విద్యాసాగర్, కుంబాల రాజ్‌కుమార్, గంగుల దిలీప్ కుమార్, బండిపెల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ చైర్మన్..

**సైకిల్ పై తిరుగుతూ.. సమస్యలు పరిష్కరిస్తూ..**



- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న మున్సిపల్ చైర్మన్
- అభినందిస్తున్న పట్టణ ప్రజలు..

**జమ్మికుంట, మే 19 (నినాదం)**

ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేస్తే గెలిచిన నాయకులు గెలిచిన తర్వాత ఇచ్చిన హామీలను మరుస్తూ ప్రజాసేవని పక్కనే పెట్టే ఈ రోజుల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజల కోసమే పని చేస్తాడని ఎన్నుకున్న నాయకుడు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్. పార్టీలకు అతీతంగా ప్రజలకు కష్టమొస్తే నేను అండగా ఉంటానని ఇచ్చిన మాట ప్రకారం గెలిచిన రోజు నుండి బాధ్యతల స్వీకరణ చేపట్టిన తర్వాత మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డును సందర్శిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్న యువ నాయకుడు ప్రశాంత్ కుమార్.

అందులో భాగంగా సోమవారం రాత్రి మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు రామన్న పల్లె లో మిషన్ భగీరథ గేట్ వాల్ లీకేజీ అయి నీరు వృధాగా పోతుండడంతో ఈ విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ కొలకాని రాజకుమారి రాజు మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ కు ఫోన్లో సమాచారం అందించగా వెంటనే స్పందించిన చైర్మన్ ఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి మున్సిపల్ ఏఈ వికాస్ కు ఫోన్ చేసి తక్షణమే సమస్య పరిష్కారం కావాలని సిబ్బందిని తీసుకొని వెళ్లి సమస్యను పరిష్కరించి నీటి వృధాను అరికట్టి గేట్ వాల్ ను సరిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏ సమయంలో అయినా తాను సిద్ధంగా ఉన్నానని పట్టణ ప్రజలకు అండగా ఉండడం తన కర్తవ్యం అని తెలిపారు. వేసవికాలం లో నీటిని వృధా కాకుండా కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. మిషన్ భగీరథ నీటిని వృధాగా రోడ్లపై వదిలేస్తున్నారని మీకు అవసరం లేకపోతే వాడుకున్న తర్వాత వాటికి నల్ల ఫిట్ చేసుకొని నీటి వృధాను అరికట్టాలని తెలిపారు. మీకు అవసరం లేని నీరు మరొకరికి అవసరం ఉంటుందని మీరు లేక అవస్థలు పడ్డ రోజులను గుర్తుంచుకొని ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు.



**ప్రధాని పిలుపుతో సైకిల్ పై ప్రయాణం....**

పార్టీలకు అతీతంగా దేశ పౌరుడిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ప్రతిరోజు సైకిల్ పై వార్డులను సందర్శిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంధనం ఆదా చేయాలనే సంకల్పంతో ప్రతిరోజు ఉదయం సైకిల్ పై ప్రయాణం చేస్తూ వార్డుల్లో తిరుగుతూ వార్డు సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఏ నాయకుడైనా మాటలు చెబుతారు కానీ చెప్పిన మాటలు అమలు చేసే వరకు తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ ముందుకు సాగుతున్న మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ను పట్టణ ప్రజల అభినందిస్తున్నారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని రామన్నపల్లి 3వ వార్డు కౌన్సిలర్ కొలకని రాజకుమారి రాజు ప్రస్తుత ఎండాకాలం దృశ్య వార్డులో నల్ల నీళ్లు లేక ప్రజలు పడుతున్న సమస్యలను రాత్రి పూట మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్‌కి ఫోన్ చేసి గేట్ వాల్ లీకేజీ సమస్య వివరించగా వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ సంబంధిత అధికారులు ఏఈ వికాస్‌కి ఫోన్ చేసి తక్షణమే సమస్య పరిష్కారం కావాలని వారితో కలిసివెళ్లి సమస్య పరిష్కరించి ప్రజలకు తమ పాలకవర్గం ఎల్లవేళల అందుబాటులో ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొలకని రాజకుమారి రాజు ఏఈ వికాస్ మిషన్ భగీరథ ఏఈ తదితరులు పాల్గొన్నారు...

## ఆపరేషన్ రోప్‌లో భాగంగా ఆక్రమణల తొలగింపు



**కోదాడ,మే 19(నినాదం):** కోదాడ పట్టణంలోని రంగ థియేటర్ నుంచి శ్రీనివాస్ థియేటర్ వరకు ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా మంగళవారం ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంతో పాటు పాదచారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఆపరేషన్ రోప్‌లో భాగంగా ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన తోపుడు బండ్లు, తాత్కాలిక దుకాణాలు, రోడ్డు ఆక్రమణలను తొలగించి వాటి ముందు రెడ్ లైన్ వేశారు. రహదారులపై అనధికా రికంగా వ్యాపారాలు నిర్వహించవద్దని వ్యాపారులకు సూచిం చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ అంజి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఫుట్‌పాత్‌లను ఆక్రమిం చకుండా సహకరించాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని హెచ్చరించారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి



**మిర్యాలగూడ, మే 19 (నినాదం):** ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి రైతుల ఇబ్బందులు వెంటనే పరిష్కరించాలని కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వేములపల్లి మండలంలోని ఆమనగల్, లక్ష్మీదేవిగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్చి 24న కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం ఇప్పటికీ కొనుగోలు కాకపోవడం దారుణమన్నారు. దాదాపు 50 రోజులుగా ధాన్యం కేంద్రాల్లో నిల్వ ఉండటంతో వడ్లు పూర్తిగా ఎండిపోతూ నాణ్యత కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంటాలకు తూకం రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించకపోవడం బాధాకరమన్నారు. లారీల కొరత, బస్తాల కొరత కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని, రైస్ మిల్లుల వద్ద దిగుమతులు ఆలస్యం కావడంతో రైతులు రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని విమర్శించారు. ఐకేపీ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని ఆరోపించారు. వారి వెంటబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి కన్మంత్ రెడ్డి అశోక్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెదమాం భరత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జవ్వాజి సత్యనారాయణ, జిల్లా నాయకులు జానకిరామ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పెదమాం ప్రసాద్, కార్యదర్శి చింతకాయలవ సైదులు, నాయకులు మనపూరి పురుషోత్తమ్, శివ, గణేష్, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### రైస్ మిల్లర్లు వరి ధాన్యంలో

# ఎలాంటి తరుగు తీయడానికి వీల్లేదు

### కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచన





**వనపర్తి ప్రతినిధి, మే19 (నినాదం) :** సన్న రకం వరి ధాన్యంతో పాటు దొడ్డు రకం వరి ధాన్యాన్ని కూడా రైస్ మిల్లర్లు తప్పనిసరిగా అన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండలంలోని రాయినిపేట గ్రామంలో ఉన్న సాయి నందన ఇండస్ట్రీస్, అమడబాకుల గ్రామంలోని సాయి శ్రీనివాస రైస్ మిల్లులను సందర్శించి వరి అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రాయిని పేట గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిల్లర్లకు పలు కీలక సూచనలు చేశారు. సన్న రకం వరి ధాన్యంతో పాటు దొడ్డు రకం వరి ధాన్యాన్ని కూడా రైస్ మిల్లర్లు పాటు తప్పని సరిగా అన్‌లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. రైతులు ధాన్యం యొక్క తేమ శాతం నిర్దేశించిన దానికన్నా తక్కువే ఇస్తున్నారన్నారు. వరి ధాన్యంలో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధిం చవద్దని స్పష్టం చేశారు. అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి మిల్లులు, గోదాముల వద్ద వేచి ఉన్న లారీలను వీలైనంత త్వరగా ఖాళీ చేయాలని సూచించారు. వాహనాలను ఎక్కువసేపు నిరీక్షింప చేయవద్దని తెలిపారు. అలాగే ట్రక్ షీట్లను వెంటనే వాట్సాప్ ద్వారా పీపీసీ ఇన్‌చార్జ్‌లకు పంపించాలని మిల్లర్లను ఆదేశించారు. దీంతో ట్యాబ్ ఎంట్రీలు త్వరగా పూర్తి అయి రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరగా జమ అవుతాయని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు కూడా కలెక్టర్ సూచనలు చేస్తూ రైతులు వరిని శుభ్రపరిచి తీసుకురావాలని అవగాహన కల్పించాలని తెలిపారు. దీంతో మిల్లర్లు కోతలు విధించే ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. అదనంగా లారీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వరి ధాన్యం తరలింపు విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, రెవెన్యూ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో సురక్షిత సమాజ నిర్మాణం



**నూతనకల్,మే 19 (నినాదం):** ప్రజల భాగస్వామ్యంతోనే సురక్షిత సమాజ నిర్మాణం జరుగుతుందని ఎస్పీ నరసింహ ఐపీఎస్ పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా ప్రజలకు సూచించారు. ప్రజల్లో భద్రతపై పోలీస్ సిబ్బంది పరికరాలు పరిశీలించి ఎస్పి నరసింహ మాట్లాడారు.. గ్రామాల్లో నేరాలు లేని సమాజ నిర్మాణం కావాలంటే ప్రజలు తప్పనిసరిగా భాగస్వామ్యం అవసరం అన్నారు. సైబర్ నేరాలు,మహిళా భద్రత,ట్రాఫిక్,ఆస్తి సంబంధిత నియమాలు తదితర విషయాలపై ప్రజలకు వివరించారు. మహిళా భద్రతపై ప్రత్యేకంగా చర్చిస్తూ అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి ఎవరికి సంప్రదించాలి అనే అంశాలపై సూచనలు చేశారు. సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని అనుమాన స్పందన లింకులు లేదా కాల్స్ కు స్పందించవద్దని తెలియజేశారు. గ్రామాల్లో వీలైతే ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఇది గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. మండల పరిధిలోని పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో మెలగాలని లేని పక్షంలో పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఈ నాటి కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్, నాగారం సీఐ నాగేశ్వరావు, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ ఆలీ, ఎస్సై నాగరాజు, ఆర్ఎస్ఐ అశోక్, డిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కానిస్టేబుల్ సుమన్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో 365 రోజుల నిత్య అన్నదానం



**రేగొండ, మే 19 (నినాదం):** ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో 365 రోజుల నిత్య అన్నదాన కార్యక్రమాన్ని భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం కొడవటంచలో భూపాలపల్లి జిల్లా ఆర్య వైశ్యులు రేగొండ ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో 365 రోజుల నిత్య అన్నదాన కార్యక్రమాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమశీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ .. నిత్య అన్నదానం ద్వారా దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని, అలాగే దేవాలయానికి వచ్చే భక్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతుందని తెలి పారు. దేవాలయ అభివృద్ధికి ఇటువంటి సేవా కార్యక్ర మాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్ర మంలో టెంపుల్ చైర్మన్ ఎన్ఎస్ఆర్, ఆర్య వైశ్య సంఘం సభ్యులు, భూపాలపల్లి మార్కెట్ చైర్మన్ గుతొజు కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, దేవాలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు



**భూపాలపల్లి, మే 19 : (నినాదం) :** ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రైస్ మిల్లులను సీజ్ చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌లతో కలిసి గణపురంలోని జానకిరామ్ రైస్ మిల్, చిట్యాల మండలం కైలాపూర్‌లోని లక్ష్మీనరసింహ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం దిగుమతి జరుగుతున్నప్పటికీ రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంటా పూర్తయ్యిన వెంటనే రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వాలని, ఆలస్యం ఎందుకు జరుగుతోందని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ట్రక్ షీట్‌లు ఇవ్వకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ముంచరాదని, ఇటువంటి చర్యల వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టమని, మిల్లులను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే విధంగా పనిచేస్తే పూర్తి సహకారం ఉంటుందని, కానీ అక్రమాలను సహించబోమని తెలిపారు. గత ఎనిమిదేళ్లుగా జరుగుతున్న దోపిడీ పద్ధతులు ఇకపై కొనసాగకుండా తక్షణమే సరిచేసుకోవాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వడం తప్పనిసరి చేయాలని, దీనిపై జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. జిల్లాలో 90 శాతం మక్కలు కొనుగోలు పూర్తి అయ్యిందని తెలిపారు. చిట్యాల మండలం తిరుమలాపూర్ లో మక్కలు రవాణా చేసేందుకు వెంటనే వాహనాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాలు వస్తే రైతులు ఇబ్బందులు పడతారని కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి తనిఖీల్లో కాంటా పూర్తికాగానే రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినప్పటికీ అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్ పాల్గొన్నారు.

## సుందరయ్య ఆశయాలు స్ఫూర్తిదాయకం



**కోదాడ,మే 19(నినాదం):** మోతే మండల కేంద్రంలో మంగళవారం పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ సుందరయ్య పీడిత ప్రజల కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించి పేదల హక్కుల కోసం కృషి చేశారన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో

## విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచాలి

**-అధికారులను ఆదేశించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**



**హనుమకొండ, మే19, (నినాదం):** బడిబాట కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వ హించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను గణనీయంగా పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఈ నెల 16వ తేదీ నుంచి జూన్ 19 వరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాల పురోగతిపై జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, మండల విద్యా శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమో దు కనీసం పది శాతం పెరిగేలా సమగ్ర కార్యాచ రణ ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామస్థాయిలో సర్పంచులు, వార్డు సభ్యులు, మండల అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులను బడిబాట కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, సురక్షిత వాతావరణం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలన్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో గతంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను ఈ విద్యా సంవత్సరం నుంచి తిరిగి ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా నమోదు తక్కువగా ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ అందిస్తున్నందున, అర్హులైన ప్రతి విద్యార్థికి ఈ సౌకర్యం చేరేలా చర్య లు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న ప్రతి చిన్నారి విద్యాభ్యాసంలో భాగస్వామి కావా లనే లక్ష్యంతో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యద ర్శులు, అంగన్వాడీ టీచర్లు సంయుక్తంగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో భవనాలకు రంగులు వేయడం, పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయడం వంటి చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా యూడైస్ నిబంధ నల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల అర్హతలు, అనుమతులు, ఫీజుల నిర్ణాయం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్న విషయాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని డీఈవో, ఎంఈవోలను ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న జనగణన కార్యక్రమంలో ఎన్యూమరే టర్లుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు గృహాల లెక్కింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, ఏఎంఓ డాక్టర్ మన్మోహన్, బడిబాట కార్యక్రమ కమ్యూనిటీ కోఆర్డినేటర్ సుమా, జీసీఈవో సునీత, జిల్లాలోని 14 మండలాల ఎంఈవోలు, పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

### చత్రపతి శివాజీ

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ మే 19(నినాదం ):-** మిర్యాలగూడ మండలం జటావత్ తండాలో ధర్మ రక్షకుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ఒక వ్యక్తి కాదు ఆయనో అజేయమైన శక్తి, ఒక చరిత్ర, ధైర్యానికి ప్రతీకని ఆయన జీవితం మనకు ఎన్నో గొప్ప పాఠాలను నేర్పుతుందన్నారు. పరాయి పాలనను ఎదిరించి, హిందూ స్వరాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు శివాజీ శత్రువుల స్త్రీలను సైతం తల్లి సమానంగా గౌరవించిన గొప్ప సంస్కృతి శివాజీ మహారాజ్ దన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయని దృఢ సంకల్పం, ప్రజల సంక్షేమాన్ని కోరుకునే పరిపాలనా దక్షత ఆయన సొంతమన్నారు. శివాజీ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళన్నారు. కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించిన యువత, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక అభినందనలన్నారు. శివాజీ మహారాజ్ చూపిన ధైర్య సాహసాలు, దేశభక్తి మనందరికీ ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలిగా

## రాయపూడి భవాని



**మిర్యాలగూడ మే 19(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలిగా రాయపూడి భవాని నియమితులయ్యారు. మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆమెని యామక పత్రాన్ని అందుకున్నారు. సందర్భంగా రాయ పూడి భవాని మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రెండు సంవత్సరాల కాలంలో ఆర్యవై శ్యుల అభ్యు న్నతి, ప్రగతి కోసం కృషి చేస్తూ, సమాజంలో అవసరమైన వారికి సేవా కార్యక్రమాలను మరింత విస్తరింపజేస్తామని తెలి పారు. ఆర్యవైశ్య మహిళల సాధికారత, సామాజిక సేవా కార్య క్రమాల బలోపేతానికి ప్రత్యేకంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

### నేడు దేశవ్యాప్తంగా

## మెడికల్ షాపుల బంద్



**అమరచింత, మే 19, (నినాదం):** ఆల్ ఇండియా ఆర్గనైజేషన్స్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపుమేరకు ఆత్మకూరు పట్టణంలో నేడు 24 గంటల పాటు మెడికల్ షాపుల బంద్ నిర్వహిస్తున్నట్లు మెడికల్ అసోసియేషన్ ఆత్మకూర్ టౌన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఆత్మకూరు మెడికల్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట ఆధ్వర్యంలో ఈ బంద్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. బంద్ కు పట్టణంలోని ప్రజలు సహకరించాలని కోరారు. ప్రధానంగా ఆన్లైన్ ద్వారా అమ్మకాలను నియంత్రించాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను నియంత్రించాలని, నకిలీ నాణ్యతలేని ఆన్లైన్ అమ్మకాలపై నిషేధం విధించాలని ప్రధాన డిమాండ్లతో సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. సమ్మెకు సహకరించాలని తహసిల్దార్ జీకే మోహన్, సిఐటి శివకుమార్, ఎస్సై జయన్న లకు వినతి పత్రాలను అందజేశామని తెలిపారు. అత్యవసరంగా ఒక మెడికల్ షాపును పట్టణంలో తెరిచి ఉంచనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి తాండూరు సుదర్శన్ శెట్టి, చెట్ల శ్రీనివాసులు, మా వచ్చి మెడికల్ స్టోర్ రంజిత్ అంత లక్ష్మి శ్రీనివాసులు అనీల్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

### ప్రజలు ఇబ్బందులు పడకుండా

## అందుబాటులో మెడికల్ షాపులు

**-జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ రష్మీ అన్నవరం**

**వనపర్తి ప్రతినిధి, మే19 (నినాదం) :** ప్రజలకు అత్యవసర వైద్య అవసరాలు, ప్రజారోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో మెడికల్ షాపులు తెరిచి ఉంటాయని జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ రష్మీ అన్నవరం చెప్పారు. 20 న బుధవారం జరగనున్న దేశవ్యాప్త బంద్ సందర్భంగా జిల్లాలో ప్రజలకు మందుల లభ్యతలో ఎటువంటి అంతరాయం కలగకుండా కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్ ప్రతినిధులతో సంప్రదించినట్లు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వనపర్తి, పెబ్బేరు, ఆత్మకూరు, కొత్తకోట పట్టణాల్లో కనీసం మూడు మెడికల్ షాపుల చొప్పున బంద్ రోజున కూడా అందుబాటులో ఉండనున్నట్లు చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న జీవన్ ధారా జనరిక్ మెడికల్ షాపులు, రెడ్ క్రాస్ జనరిక్ మెడికల్ షాపు కూడా బంద్ రోజున ప్రజలకు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. మెడ్‌ప్లస్, అపోలో వంటి రిటైల్ ఫార్మసీ చైన్ ప్రతినిధులతో సంప్రదించగా వారు కూడా బంద్ రోజున తమ సేవలను కొనసాగిస్తారని, ప్రజలకు మందుల లభ్యతలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ప్రాంతం, పట్టణంలో కనీసం ఒక మెడికల్ షాప్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అత్యవసర వైద్య అవసరాల కోసం మెడికల్ సేవలు అందుబాటులో ఉంటాయని జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తెలియజేసిందన్నారు. మందుల లభ్యతకు సంబంధించిన సమాచారం కొరకు లేదా అత్యవసర వైద్య అవసరాల సందర్భంలో బంద్ రోజున ప్రజలు జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ (మొబైల్ నెంబర్- 8333925874) ను సంప్రదించవచ్చని చెప్పారు

### భక్తుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం

**రాష్ట్ర వైద్యారోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్**



**మహదేవపూర్ మే 19, (నినాదం);** నెల 21 నుండి జూన్ 1 వరకు కాళేశ్వరం లో జరిగే సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తుల ఆరోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం కాళేశ్వరం లో అంత్య పుష్కరాలలో వైద్య సేవల ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ఆయన పర్యటించారు. కాళేశ్వరం పరిసర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన 10 వైద్య శిబిరాలను, 20 పడకల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన 2 ఆసుపత్రులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి అంత్య పుష్కరాలకు భారీగా వచ్చే భక్తులకు వైద్య ఆరోగ్యశాఖ తరపున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. వైద్య శిబిరాలలో అవసరమైన మందులు, సిబ్బంది, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, ములుగు, హనుమకొండ జిల్లాల వైద్యాధికారులు డాక్టర్ మధుసూదన్, డాక్టర్ గోపాలరావు, డాక్టర్ అన్నయ్య తోపాటు ప్రోగ్రాం అధికారులు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### పెండింగ్ కేసులు లేకుండా

## వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలి






**-ఎస్పీ శరత్ చంద్రపవర్**

**నల్లగొండ ప్రతినిధి మే 19 (నినాదం):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల నియంత్రణపై పోలీసులు సమర్థవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నలగొండ నెలవారీ నేర సమీక్ష సమావేశంలో పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. చీటింగ్ కేసులు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, డయల్-100 కాల్స్‌కు వెంటనే స్పందించాలని తెలిపారు. ప్రజలకు మర్యాదపూర్వక సేవలు అందిస్తూ నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్ బి, డి ఎస్ పి మల్లారెడ్డి, డిఎస్పీలు శివరాం రెడ్డి, రాజశేఖర్ రాజు, శ్రీనివాసరావు, డి సి ఆర్ బి, డి.ఎస్.పి రవి, సైబర్ క్రైమ్ డి.ఎస్.పి నారాయణ, జిల్లా సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### సారా విక్రయిదారుల

## బైండోవర్



**మిర్యాలగూడ మే 19 (నినాదం) :** మిర్యాలగూడ మండలం గోపసముద్రం తండాకు చెందిన మహిళ నాటు సారా తయారు చేయకుండా, విక్రాయించకుండా ఉండేలా మిర్యాలగూడ తహసీల్దార్, మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ పి.శ్రీనివాస్ ముందు మంగళవారం బైండ్ ఓవర్ చేయాంచారు. ఎక్సయిజ్ కాన్స్టేబుల్ ఆమెను అదుపులోకి తీసుకుని తహసీల్దార్ ముందు ప్రవేశపెట్టగా భవిష్యత్తులో మళ్లీ నాటుసారా తయారీ, విక్రయాలు చేస్తే కఠిన శిక్షలున్నాయని జైలుకు పంపాల్సి ఉంటుందని తహసీల్దార్ శ్రీనివాస్ హెచ్చరించారు.



## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన
# జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్ధిపేట/బ్యూరో, నినాదం**

ఖరీఫ్ సీజన్ లో సన్న వరి ధాన్యం పండించేందుకు ప్రతి రైతు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ హైమావతి పిలుపునిచ్చారు.మంగళ వారం రోజున చేర్యాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మక్కలు, వరి ధాన్యం లిఫ్ట్ చెయ్యడంలో జాప్యం జరుగుతుందనీ గమనించి ఏఎంసిలోని షెడ్ ఉన్న ప్రాంతంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని దిగుమతి చేయాలని ఏఎంసి సిబ్బందిని ఆదేశించారు.షెడ్ లోపల ఉన్న వరి, మక్కలను వెంటనే కాంటా చేసి కొనుగోలు చేసి శుభ్రం చేయాలని, ఏఎంసి మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుండి కొనుగోలు ధాన్యాన్ని లారీలు, ట్రాక్టర్ లో తరలించిన ధాన్యాన్ని ఇక్కడ దిగుమతి చేసి సివిల్ సప్లై అధికారుల సమక్షంలో భద్రపరచనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని, వచ్చే ఖరీఫ్ లో మాత్రం సన్న వడ్లను పండించాలని, గత మూడు సీజన్ లుగా దొడ్డు రకం వడ్లు పండించడం వలన గోదాం మరియు మిల్లులో స్టోరేజ్ కి ఇబ్బందిగా ఉందని అందుకే రైతులు సన్న వడ్లు పండిస్తే రేషన్ దుకాణాలకు మన ధాన్యాన్ని పంపించనున్నట్లు రైతులకు తెలిపారు.

## ముత్యంపేట నిజాం చక్కెర కర్మాగారం
# పునః ప్రారంభించాలి

### మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు విజ్ఞప్తి

**కోరుట్ల, మే 19 (నినాదం):** కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధి మల్లాపూర్ మండలంలోని ముత్యంపేటలో టీఆర్ఎస్ ప్రభుత్వం మూసి వేసిన నిజాం చక్కెర కర్మాగారాన్ని వెంటనే పునరుదరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబు ను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ



ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీ వద్ద మీతో పాటు ప్రస్తుత ఉపముఖ్యమంత్రి అప్పటి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకులు బట్టి విక్రమార్క కాంగ్రెస్ శ్రేణులు అందరం కలిసి ధర్నా చేసిన విషయాన్ని మంత్రికి గుర్తు చేశారు. పునరుద్దరణ పనులు చేపట్టే విషయంలో రాష్ట్ర మంత్రి సానుకూలంగా స్పందించారని జువ్వాడి కృష్ణారావు తెలిపారు.



# ప్రాంతమేదైనా
# పర్పస్ ప్రజాసేవే...



**లక్ష్మణ్ జన్మదినం సందర్భంగా నినాదం ప్రత్యేక ఇంటర్వ్యూ**

***పోలీసు ఉద్యోగం చాలా పవిత్రమైనది. సేవా భావం కలిగిన వారు మాత్రమే ఈ విధుల్లో చేరాలి. విధి నిర్వహణలో చాలా మార్పులు వచ్చాయి. ప్రతి పోలీసు కేసు విచారణకు అవసరమైన అన్ని నైపుణ్యా లు కలిగి ఉండాలి. విధాన పరంగా విధులు నిర్వహిస్తేనే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందుతాయి. ఈ విషయంలో దేశంలోనే కేరళ పోలీస్ వ్యవస్థ ప్రత్యేకమైనది. పారదర్శకతకు పెట్టింది పేరు. నేరాల అదుపులో శాస్త్ర సాంకేతికతకు అగ్రస్థానం. పోలీసు గానే రాష్ట్రానికి, దేశానికి సేవలందించడంపై దృష్టి సారించాను. భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు అవకాశం వస్తే రాజకీయ ప్రవేశం గురించి సైతం ఆలోచిస్తా. నినాదం సిఈఓ మోహన్ పూసాలతో కేరళ అదనపు డీజీపీ గుగులోతు లక్ష్మణ్ చిట్ చాట్.***

**నినాదం: మీ కుటుంబ నేపథ్యం ఏమిటి ?**

**ఏడిజీ:** మా కుటుంబం మొదటి నుండి ప్రజలకు దగ్గరగా, వారికి సేవలు చేస్తూ వచ్చింది. మా నాన్న గోలియా ఉపాధ్యాయ వృత్తిని వదిలేసి, వ్యవసాయంతో పాటు కొన్ని రోజులు సివిల్ కాంట్రాక్టర్ గా పనిచేశారు. తదనంతరం ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా చాప్లా తండాలో 17 సంవత్సరాల పాటు పంచాయతీ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహించారు. మా అక్క, బావలు కూడా సర్పంచులుగా పనిచేసి ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దారు.



**నినాదం: తెలంగాణ రాజకీయాల్లో అవకాశం వస్తే ఎలా స్పందిస్తారు ?**

**ఏడిజీ:** పోలీసు పరంగా రాష్ట్రానికి దేశానికి ఎలా సేవలందించాలి అనేదానిపైనే ప్రధాన దృష్టి సారించాను. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా రెండు సంవత్సరాలలో డీజీపీ అయ్యే అవకాశాలు అత్యధికంగా ఉన్నాయి. పాలకులు ప్రభుత్వ అధికారుల పనితీరు పైనే ఆధారపడి ఉంటారు. అందుకే నాకున్న అవకాశాల మేరకు ప్రజలకు మంచి సేవలు అందించాలనుకుంటున్నాను. రాజకీయంగా తెలంగాణలో ఇప్పటికే చాలా పార్టీలు నన్ను ఆహ్వానించాయి. ఇప్పటికంటే ప్రజలకు మరిన్ని సేవలు అందించే అవకాశం లభిస్తే భవిష్యత్తులో రాజకీయ ప్రవేశం గురించి ఆలోచన చేస్తాను.



**నినాదం : ఐపీఎస్ కావాలనే ఆసక్తి ఎందుకు ఏర్పడింది ?**



**ఏడిజీ:** నేను చదువుతున్న కాలంలో కలెక్టర్లు, ఎస్పీలు ప్రజలకు చేస్తున్న సేవలను దగ్గర నుండి గమనించాను. తాను కూడా అదేవిధంగా ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. దీంతో సివిల్స్ పై దృష్టి సారించాను. అనుకున్నట్లుగానే 1997లో ఐపిఎస్ సాధించాను. అంచలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం కేరళ అదనపు డీజీపీగా, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాను.

**నినాదం : స్వరాష్ట్రం కాకపోయినా ఎలా కేరళ ప్రజల్లో ప్రత్యేక మార్క్ సాధించారు ?**

**ఏడీజీ:** విధి నిర్వహణలో నేను అందరినీ సమానంగా భావిస్తాను. ప్రతి ఒక్కరితో సోదర భావంతో మెదులుకుంటూ, మానవతే నా మతంగా ముందుకు వెళతాను. ఎక్కువ శాతం కులం మతం ఆధారిత నిర్ణయాలు తీసుకుంటున్న సమాజంలో నిష్పక్షపాత అధికారిగా ఉండే కేరళ పోలీసు వ్యవస్థలో మొదటి ఐదుగురిలో నేను ఒకరిగా నిలిచాను. ఇదే ప్రజల్లో ప్రత్యేక మార్క్ సాధించేందుకు నాకు అవకాశం కల్పించింది.

**నినాదం : అక్కడి పోలీసు అధికారులు, సిబ్బంది సహకారం ఎలా ఉంది ?**

**ఏడీజీ:** దేశంలోనే కేరళ పోలీసు వ్యవస్థకు ప్రత్యేక స్థానం ఉంది. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు అందరూ ఉన్నత విద్యావంతులు. బెదిరించడంతో కాకుండా వారి మేధో శక్తికి అనుగుణంగా మంచి గైడెన్స్, ఐడియాలు అందించి పనిచేయడం జరుగుతుంది. విధుల్లో ప్రతి ఒక్కరికి లక్ష్యం, ఆశయం ఉండే విధంగా తీర్చిదిద్ది విధానపరమైన విధులు నిర్వర్తించడం అలవాటు చేస్తాము. దీని ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి, ఒక ఉన్నతమైన పోలీసు వ్యవస్థను రూపొందించడం జరుగుతుంది. కాబట్టి నేరాల అదుపులో కింది నుండి పై వరకు వ్యవస్థ సమన్వయంతో పనిచేస్తుంది.

**నినాదం : తెలంగాణ, కేరళ మధ్య మీరు గమనించిన తేడా ఏమిటి ?**

**ఏడీజీ:** తెలంగాణ మొదటి నుండి నక్సల్స్ ప్రభావిత రాష్ట్రం. కేరళలో వైట్ కాలర్ నేరాలు అధికంగా ఉంటాయి. తెలంగాణలో ఫీల్డ్ వర్క్ ఎక్కువగా కనిపిస్తుంది. కేరళలో డాక్యుమెంటేషన్ వర్క్ ఎక్కువ ఉంటుంది. కేసు విచారణ అనేది కేరళలో శాస్త్ర సాంకేతికతతో పూర్తిగా భిన్నంగా కొనసాగుతోంది. సామాజిక, పాలనాపరమైన సమస్యల పరిష్కారం కోసం టెక్నాలజీని కేరళ పోలీసు అత్యధికంగా ఉపయోగించుకుంటుంది. వంద శాతం విద్యావంతులు కలిగిన ఈ రాష్ట్రంలో సముచిత పరిపాలన ఉంటుంది. ఒక అధికారి ఏదైనా విధానాన్ని ప్రవేశపెడితే అతని తర్వాత అది ఉండదు. కానీ కేరళలో ఒక విధానాన్ని తీసుకువస్తే అది నిరంతరం కొనసాగుతుంది. విజ్ఞానానికి అధిక ప్రాధాన్యతనిస్తూ కేరళ రాష్ట్రంలో నిర్మాణాత్మక విధానానికి పోలీసు వ్యవస్థ పెద్ద పీఠం చేస్తుంది.



**నినాదం : ప్రస్తుత పోలీసింగ్ పై మారుతున్న సామాజిక పరిస్థితుల ప్రభావం ఎలా ఉంది ?**

**ఏడీజీ:** కొన్ని రాష్ట్రాలలో సామాజికంగా అగ్రస్థానంలో ఉన్న వారి పెత్తనం కొనసాగుతుంది. కానీ కేరళలో చట్టానికి అందరూ సమానమే. ఎవరు ఉన్నతులుగా పనిచేస్తే వారిని ప్రజలు ఆదరిస్తారు. గుర్తింపు కూడా వారికే దక్కుతుంది.

**నినాదం : సోషల్ మీడియా, సైబర్ క్రైమ్ ప్రభావం ఎలా ఉంది ?**

**ఏడీజీ:** సమాజంలో సోషల్ మీడియా పాత్ర చాలా కీలకంగా మారింది. ఇది ద్విముఖంగా పనిచేస్తుంది. సోషల్ మీడియా ద్వారా చీటింగ్, బ్లాక్ మెయిలింగ్ చేసేవారు అధికంగా ఉంటారు. వారితో జాగ్రత్తగా ఉండాలి. సైబర్ నేరాల విషయంలో కేరళ, తెలంగాణ కొంతవరకు బెస్ట్ గా ఉన్నప్పటికీ ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలి. ఈజీ మనీకి అలవాటు పడి మోసాలు చేస్తుంటారు. ఇలాంటి నేరస్తులను పట్టుకోవడంలో కేరళ ఉన్నతంగా పనిచేస్తుంది. దేశంలో సైబర్ సెక్యూరిటీ పెంచుకోవలసిన అవసరం ఉంది.

**నినాదం: తెలంగాణతో పోలిస్తే అక్కడి ప్రజాప్రతినిధుల సమన్వయం ఎలా ఉంటుంది ?**

**ఏడీజీ:** పోలీసులపై ప్రజాప్రతినిధుల ప్రభావం అన్ని రాష్ట్రాలలోనూ ఉంటుంది. ఏదైనా విషయంలో వారు చెప్పింది సహేతుకంగా లేకుంటే, పోలీసు అధికారుల వివరణను కేరళ ప్రజాప్రతినిధులు గౌరవిస్తారు. ఇతర రాష్ట్రాల మాదిరి కాకుండా ఉన్నత విద్యావంతులైన ప్రజాప్రతినిధులు ఉండడంతో ఇక్కడ నిరంకుశత్వానికి వారు అవకాశం ఇవ్వరు. ఇతర రాష్ట్రాల్లో అయితే ప్రజా ప్రతినిధులు చెప్పింది మాత్రమే చేయాలి. ఇందుకు భిన్నమైన కేరళ పరిస్థితులు దేశం లోని అన్ని రాష్ట్రాలలో రావాలని కోరుకుంటున్నాను.

**నినాదం : మీ పోలీసు యువతకు మీరిచ్చే సందేశం ఏమిటి ?**

**ఏడీజీ:** పోలీసు ఉద్యోగం చాలా పవిత్రమైంది. సేవా భావం కలిగిన వారు చేరితే బాగుంటుంది. ప్రస్తుతం పోలీసు ఉద్యోగం చాలా ఛాలెంజ్ గా మారింది. టెక్నాలజీ అభివృద్ధి చెందే కొద్దీ దానిపై అన్ని రకాల పట్టు నైపుణ్యం పొందాల్సి వస్తోంది. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా పోలీసు వ్యవస్థ టెక్నాలజీని వాడుతుంది. కాబట్టి కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ కేసు విచారణకు అవసరమయ్యే సామర్థ్యాలు నైపుణ్యతలు కలిగి ఉండాలి.



## ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా
# డ్రాగన్ గ్లింప్స్ విడుదల

యంగ్ టైగర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా చిత్రం నుంచి ఎట్టకేలకు ఒక భారీ అప్‌డేట్ వచ్చేసింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు మే 20 పురస్కరించుకుని, మేకర్స్ అభిమానుల కోసం ఒక అద్భుతమైన సర్ప్రైజ్‌ప్లాన్ చేశారు. ఈ రోజు అర్ధరాత్రి సరిగ్గా 11:52 గంటలకి ఈ చిత్రం యొక్క ఫస్ట్ గ్లింప్స్ డిజిటల్ ప్లాట్ ఫార్మ్స్‌తో పాటు, ఎంపిక చేసిన థియేటర్లలో భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో గట్టిటాక వినిపిస్తోంది. సెన్సార్ బోర్డ్ వెబ్‌సైట్‌లో కూడా 'గ్లింప్స్ ఆఫ్ డ్రాగన్' పేరుతో సర్టిఫికేట్ పొందినట్లు సమాచారం రావడంతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. ఈ రాత్రి గ్లింప్స్ ద్వారా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. సాధారణంగా వచ్చే టీజర్లు లేదా గ్లింప్స్‌లు ఒకటి లేదా రెండు నిమిషాలు మాత్రమే ఉంటాయి. కానీ, ప్రశాంత్ నీల్ ఈసారి భిన్నంగా ఏకంగా 4 నిమిషాల 35 సెకన్ల రన్ టైమ్‌తో ఈ గ్లింప్స్‌ను కట్ చేసినట్లు తెలుస్తోంది. సినిమా యొక్క కథా నేపథ్యాన్ని, ఆ ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయడం కోసమే ఇంత సుదీర్ఘమైన విజువల్స్‌ను ప్లాన్ చేశారట. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ హై బ్జడెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాలకు ఊపిరి పోసిన రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ క్రేజీ పాన్-ఇండియా విజువల్ వండర్ జూన్ 11, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

NINADAM CINEMA

## కాక్‌టెయిల్-2
# విభిన్నమైన మూవీ
### హీరోయిన్ రష్మిక మందన్నా

వైవిధ్యమైన పాత్రలో ప్రేక్షకుల్ని అలరిస్తూ మెప్పిస్తుంటుంది కథానాయిక రష్మిక. ప్రస్తుతం ఆమె కాక్ టెయిల్-2 సినిమాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. హిందీ హీరో షాహిద్ కపూర్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. హోమి అడజానియా దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను ఈ నెల 29న విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన మ్యూజికల్ ఈవెంట్‌ను నిర్వహించింది చిత్రబృందం. రష్మిక మాట్లాడుతూ.. 'కాకటేయిల్ 2' చాలా భిన్నమైన చిత్రం. మీ ఊహకు కూడా అందదు. ముఖ్యంగా ఈ సినిమాలో కృతి అద్భుతంగా నటించింది. మాకు, షాహిద్‌కు మధ్య కెమిస్ట్రీ మరో స్థాయిలో ఉంటుంది. ఈ భిన్నమైన ప్రేమకథను అందరూ ఎంజాయ్ చేస్తారు. ఇప్పటి వరకూ మీరు చూసింది చాలా తక్కువ. ముందు ముందు మంచి సర్ ప్రైజ్ లు ఉన్నాయి. వాటిని చూడడం కోసం నేను కూడా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అని చెప్పుకొచ్చింది. మడాక ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 19న థియేటర్లలోకి రాబోతుంది.



## బాలల చిత్రంగా
# సమ్మర్ హాలిడేస్

ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై 'సమ్మర్ హాలిడేస్' అనే బాలల చిత్రం రాబోతోంది. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసే అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, 'మన శంకర వరప్రసాద్ గారు' మూవీ ఫేమ్ బేబి ఖుషి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మంగళవారం ఖుషి పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి బర్త్ డే పోస్టర్ రిలీజ్ చేశారు. ఖుషి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కూతురి పాత్రలో నటించి అందరిని ఆకట్టుకుంది. ఇందులో ఆ చిన్నారి కీలక పాత్రతో మెప్పించనుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.





# 23న భోపాల్‌లో పెద్ది సందడి

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జూన్ 4న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ నగరాల్లో దీని స్పెషల్ ఈవెంట్‌ను నిర్వహించాలని టీమ్ భావిస్తోంది. తాజాగా ముంబయిలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగిన విషయం తెలిసిందే. దీని తర్వాత మే 23న మధ్య ప్రదేశ్‌లోని భోపాల్‌లో ఏఆర్ రెహమాన్‌తో లైవ్ కాన్సర్ట్‌ను నిర్వహించనున్నారు.
భారీ స్థాయిలో జరగనున్న ఈ ఈవెంట్ కోసం టీమ్ పనులు ప్రారంభించింది. తాజాగా భోపాల్‌లోని బీహెచ్‌ఈఎల్ గ్రౌండ్స్‌లో పూజా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇప్పటికే 'పెద్ది'నుంచి వచ్చిన రెండు పాటలు సూపర్ హిట్‌గా నిలిచి కోట్లలో వ్యూస్‌ను సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు స్పెషల్ సాంగ్ రానుండడంతో అందరిలో ఆసక్తి నెలకొంది. 'పెద్ది'లో స్పెషల్ సాంగ్ హైలైట్‌గా నిలుస్తుందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో బుచ్చిబాబు తెలిపారు. ఆ పాట ఏఆర్ రెహమాన్ మ్యూజిక బ్లాస్ట్ అని పేర్కొన్నారు. ఇక తాజాగా విడుదలైన 'పెద్ది' ట్రైలర్ అన్ని భాషల్లో కలిపి 63 మిలియన్ల వ్యూస్ వచ్చినట్లు టీమ్ తెలిపింది. అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ అది ట్రెండింగ్‌లో ఉందని పేర్కొంది. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటిస్తోన్న ఈ సినిమాలో శివరాజ్ కుమార్, జగపతి బాబు కీలకపాత్రల్లో కనిపించనున్నారు.

# కమల్ హాసన్ పొదుపు మంత్రం

### ఎకానమీ సీట్లో హైదరాబాద్‌కు రాక

విశ్వనాయకుడు కమల్‌హాసన్ తీసుకున్న ఓ నిర్ణయంతో ఆయన ఎంత గొప్ప నటుడో, ఆయన వ్యక్తిత్వం ఎంత గొప్పదో చెబుతూ వైజయంతీ మూవీస్ సంస్థ ఓ ట్వీట్ చేసింది. ఇటీవల కాలంలో సినిమా షఉటింగ్ బడ్జెట్ కన్నా నటీనటులకు కల్పించే సౌకర్యాలు ఖర్చే ఎక్కువ అవుతోంది. మేకర్స్ అనవసరపు ఆర్భాటాల తగ్గించుకోవాలంటూ కమల్ హాసన్ ఇటీవల ఓ ప్రకటన జారీ చేశారు. అంతేకాదు దానిని ఆచరణ రూపంలోనూ చూపించారు. ఈ నేపథ్యంలో ఆయన 'కల్కి' సీక్వెల్ షఉటింగ్‌కు ఎకానమీ ఫ్లైట్‌లో హైదరాబాద్‌కు వచ్చారు. దీనిని ఉదహరిస్తూ వైజయంతి మూవీస్ సంస్థ ఆయనను అభినందించింది. 'ప్రస్తుతం సినిమా పరిశ్రమ నిర్మాణ పరంగా ఎంతో కష్టాలను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో కమల్‌హాసన్ ప్రైవేట్ చార్టర్ విమానాలు, విలాసవంతమైన ప్రయాణాలను పక్కనపెట్టి, ఎకానమీ ఫ్లైట్‌లో నేరుగా షూటింగ్ సెట్‌కు వస్తున్నారు. ఆ నిర్ణయం ఆయన ఎంతటి దిగ్గజమో తెలియజేస్తోంది. చిత్ర పరిశ్రమలో అద్భుతాలు జరగడానికి ఇది మొదటి అడుగు అనుకోవచ్చు' అని ట్వీట్‌లో వైజయంతి మూవీస్ సంస్థ పేర్కొంది. ప్రభాస్ హీరోగా నాగ అశ్విన్ దర్శకత్వం వహించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి కొనసాగింపుగా కల్కి పార్ట్ 2 రూపొందుతున్న సంగతి తెలిసిందే! ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఇందులో కమల్ సుప్రీం యాస్కిన్‌గా నటిస్తున్నారు.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787